Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12


ఆదివారం, 6 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## భద్రాద్రిలో నేడు సీతారామ కల్యాణం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సాక్షి: నేడు భద్రాచలంలో అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం జరగనుంది. ఇందులో భాగంగా రాములోకి కళ్యాణ మహోత్సవానికి ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం శంఖు, చక్ర, ధనుర్బాణాలను ధరించి సీతమ్మతో కూడిన రాముడి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి పల్లకీలో వెలుపలకు తీసుకొస్తారు. కల్యాణ వేదిక మీదకు వెళ్తున్న సీతారాములకు భజంత్రీలు, కోలాటం, సంప్రదాయ నృత్యాలతో భక్తజనం స్వాగతం పలుకుతారు. జై శ్రీరామ్ నినాదాల నడుమ మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్లు చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు కల్యాణ క్రతువు మొదలవుతుంది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తారు.



- మనకు తెలంగాణ ఒక టాస్క్.. వాళ్లకు పొలిటికల్ గేమ్
- తెలంగాణపై మనకున్న ఆవేదన వేరే పార్టీకి ఉండదు
- రజతోత్సవ సభకు అంచనాకు మించి తరలివస్తరు
- మహాసభ తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం
- అనంతరం గ్రామస్థాయి నుంచి కమిటీల నిర్మాణం
- పార్టీ జిల్లా కార్యాలయాలు కేంద్రంగా శిక్షణ తరగతులు
- అధికారం ఉన్నదని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే
- న్యాయస్థానాలు, సభ్యసమాజం తిప్పి కొడుతయ్
- సెంట్రల్ యూనివర్సిటీ ఘటనే ఇందుకు నిదర్శనం
- ఎంతో జాగ్రత్తగా తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టినం
- దాన్ని కాపాడలేక రాష్ట్ర ఆర్థిక ప్రతిష్టను దిగజార్చిండ్రు
- వివిధ జిల్లాల బీఆర్ఎస్ ముఖ్య నేతలతో జరిగిన
- సమావేశంలో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

### హెచ్‌సీయూ విద్యార్థులకు కేసీఆర్ అభినందన

# మీ తండ్లాట నాకు తెలుసు

**మనకు తెలంగాణ అంటే ఒక టాస్.. ఇతరులకు అది పొలిటికల్ గేమ్.. రాజకీయ కోణం పకన పెడితే, తెలంగాణ ప్రజల పట్ల బీఆర్ఎస్ శ్రేణులకు ఉండే చిత్తశుద్ధి మరెవరికీ ఉండదు. 15 ఏండ్లు రాష్ట్రం కోసం కొట్లాడిన బిడ్డలుగా, పదేండ్లపాటు రాష్ట్ర ప్రగతి కోసం తండ్లాడిన బిడ్డలుగా ప్రజల సంక్షేమం పట్ల మనకే కడుపు నొప్పి ఉంటది. నిత్యం ప్రజల నడుమ ఉంటూ వారి సమస్యల పరిషారానికి కృషి చేయండి.**


**తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పాటైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కేవలం తెలంగాణ విద్యార్థులే చదువుకోరు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు ఇక్కడికి వస్తుంటరు. అంతటి ఖ్యాతి గడించిన హెచ్‌సీయూ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదు. అధికారం ఉన్నదని నోటికొచ్చినట్టు మాట్లాడి, ఇష్టమొచ్చిన్నట్టు వ్యవహరిస్తే అటు న్యాయస్థానాలు, ఇటు సభ్యసమాజం, విద్యార్థిలోకం తిప్పికొడుతయి.**

**- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 5:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విషయంలో విద్యార్థులు ప్రదర్శించిన శాంతియుత పోరాట పద్ధతి భేష్ అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అభినందించారు. విశ్వఖ్యాతి గడించిన హెచ్‌సీయూ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్ తప్పుబట్టారు. విద్యార్థుల పోరాటానికి మద్దతుగా నిలిచిన పార్టీ శ్రేణులను అభినందించారు. అధికారం చేతిలో ఉన్నదని ఇష్టమొచ్చినట్టు చేస్తే అటు న్యాయస్థానాలు, ఇటు సభ్యసమాజం, విద్యార్థిలోకం తిప్పికొడతాయని, ఇందుకు హెచ్‌సీయూ ఘటననే గుణపాఠంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవుపలికారు. ఎంతో జాగ్రత్తగా - మిగతా 2వ పేజీలో

# ఫేక్ ప్రచారం

- ఏఐతో నకిలీ ఫొటోలు, వీడియోలపై విచారణకు ఆదేశించాలని న్యాయస్థానాలను కోరదాం
- కంచ గచ్చిబౌలి భూముల కేసులపై ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సైబర్ క్రైంను బలోపేతం చేయాలని స్పష్టీకరణ
- అధునాతన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్ సమకూర్చుకోవాలని సూచన
- సోషల్ మీడియాలో ప్రచారంపై ఫైర్



**హైదరాబాద్:** కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో సృష్టించిన కంచ గచ్చిబౌలి భూముల వివాదం తరహాలో ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైం విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏఐతో తయారైన ఫేక్ కంటెంట్‌ను పసిగట్టేలా అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సూచించారు. సమాజాన్ని తప్పు దోవ పట్టించేలా ఉన్న ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయస్థానాలకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టుల్లో ఉన్న కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయిలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియాలో కృత్రిమంగా వివాదం సృష్టించడంపై ఈ భేటీలో ఆందోళన వ్యక్తమైంది.

**ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా...**

'ఏఐ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయడంతో కంచ గచ్చి'చిలి భూముల వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. వాస్తవాలు వెల్లడించేలోగా అబద్ధాలు సోషల్ మీడియాలో దేశమంతా వైరల్ కావడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లు ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీసినట్లు నకిలీ ఫొటోలు, వీడియోలు తయారు చేశారు. ప్రముఖులు సైతం వాటిని నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయింది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లంతా ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టులను చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారు. ఈ భూములపై తొలుత నకిలీ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కాసేపటికే పోస్టును తొలిగించి క్షమాపణ చెప్పారు. మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారు'అని అధికారులు సీఎంకు వివరించారు.

**ఏఐతో ప్రజాస్వామ్య వ్యవస్థలకు ముప్పు: పోలీసులు**

'కంచ గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాల్ విసిరింది. భారత్-పాక్, భారత్-చైనా సరిహద్దుల్లో వివాదాలు, ఘర్షణలకు - 2వ పేజీలో

## వాయుసేన, పౌర విమానయాన సేవలకు సిద్ధంగా ఆదిలాబాద్ విమానాశ్రయం...


**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వినతికి రక్షణమంత్రి రాజ్‌నాథ్ స్పందన**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** ఆదిలాబాద్‌లో రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌర విమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వినతికి రాజ్‌నాథ్‌సింగ్ లేఖ ద్వారా స్పందించారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నామని రాజ్‌నాథ్‌సింగ్ కిషన్‌రెడ్డికి రాసిన లేఖలో స్పష్టం చేశారు. కొంతకాలంగా స్థానిక ప్రజలు, నాయకుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమా నాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజా వసరాలకు వినియోగించుకునేలా చొరవ తీసుకో వాలని విన్నవించానని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు - 2వ పేజీలో

## బీఆర్ఎస్‌ను మించిన దోపిడీ

- వాళ్లు పదేళ్లలో రూ.20 వేల కోట్ల విలువైన భూములమ్మారు
- వీళ్లు ఏడాదిలోనే రూ.50 వేల కోట్ల భూములు అమ్మాలని చూస్తున్నారు
- భవిష్యత్తు తరాలకు గజం భూమైనా మిగల్చరా?: బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్ 5:** భూముల అమ్మకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎసను మించిపోతోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రూ.20 వేల కోట్ల విలువైన భూములను విక్రయించగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రూ.50 వేల కోట్ల విలువైన భూములు విక్రయించి, పెద్దమొత్తంలో దండుకునేందుకు సిద్ధమైందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు భావితరాలకు గజం జాగా కూడా లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బండి సంజయ్ నివాళులర్పించారు. అనంతరం, మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిందన్నారు. ప్రభుత్వ వైఖరిని విమర్శించిన స్కాలర్ రోహిత్‌పై దాడి చేయడమే కాకుండా ఆయన్ను జైలుకు పంపించారన్నారు. రోహిత్ మీద అక్రమ ఆయుధాల కేసు పెట్టి ఆయన జీవితాన్ని నాశనం చేస్తారా? అని మండిపడ్డారు. విద్యార్థులపై - 2వ పేజీలో

## ఇంటికెళ్లి.. ఫైలుపై సంతకం చేయించుకొని రండి

- నీటిపారుదల సమీక్షకు ముఖ్య కార్యదర్శి గైర్హాజరు.. అధికార్లకు మంత్రి ఉత్తమ్ ఆదేశం
- సీతారామ సవరణ జీవో జారీకి నిర్దేశం
- సెక్రటరీ ఫోన్ ఎత్తడం లేదన్న అధికారులు
- చర్చనీయాంశమైన వ్యవహారం



**హైదరాబాద్, మార్చి 5:** రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి వ్యవహార శైలి మరోసారి చర్చనీయాంశం అయింది. సీనియర్ ఐఏఎస్ అయిన ఆయనకు నిజాయితీపరుడిగా పేరున్నప్పటికీ.. విధులు, బాధ్యతల పట్ల ప్రభుత్వం ఆశించినంత వేగంగా స్పందించడం లేదనే అభిప్రాయాలున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులపై శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన సమీక్షకు ముఖ్య కార్యదర్శి గైర్హాజరయ్యారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో పర్యటించనుండడంతో.. సీతారామ ఎత్తిపోతల పథకం/ సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజె క్టుకు సంబంధించి సవరణ అంచనాలకు పరిపాలనపరమైన అనుమతినిస్తూ జీవో జారీ చేయాలని సమీక్ష సందర్భంగా మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. అయితే ముఖ్య కార్యదర్శి ఫోన్ ఎత్తడంలేదని, అలాంటప్పుడు జీవో ఎలా జారీ చేయాలని అధికారులు విన్నవించుకున్నారు. దీంతో, "ఇంటికెళ్లి.. ఫైలుపై సంతకం చేయించుకొని రండి. వెంటనే పరిపాలన పరమైన అనుమతులు ఇస్తూ ఈ రోజే (శనివారం) జీవో జారీ చేయండి" అంటూ మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. వాస్తవానికి సీతమ్మసాగర్ ప్రాజెక్టు సవరణ అంచనాలను నిశితంగా పరిశీలించి.. హేతుబద్ధంగా ఉన్నాయో, లేదో ప్రతిపాదనలు పరిశీలించాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఇటీవలే మంత్రివర్గం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు సవరణ అంచనాలకు రామకృష్ణారావు ఆమోదముద్ర కూడా వేశారు. కాగా, ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకావడంతోపాటు సన్నబియ్యం అందుకుంటున్న లబ్ధిదారుడి ఇంట్లో భోజనం కూడా చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టుపై సీఎం ప్రకటన ఉంటుందని గుర్తించిన మంత్రి ఉత్తమ్.. వెంటనే సవరణ అంచనాలకు పరిపాలనపరమైన అనుమతులు ఇస్తూ జీవో జారీ చేయాలని - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 6 ఏప్రిల్, 2025

## నేడు ఉత్తరాఖండ్‌కు మంత్రులు పొన్నం, సీతక్క




**హైదరాబాద్:** సామాజిక న్యాయం సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షతన ఈనెల 7, 8 తేదీల్లో డెహ్రాడూన్‌లో జరగనున్న చింతన్ శిబిర్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరు కానున్నారు. ఇందులో భాగంగా మంత్రులు ఆదివారం మధ్యాహ్నం ఉత్తరాఖండ్‌కు బయలుదేరనున్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, దేశానికి దిక్సూచిగా నిలిచిన కులగణన, బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సదస్సులో ప్రసంగిస్తారు. అదేవిధంగా రాష్ట్రంలో వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలను మంత్రి సీతక్క ఈ సందర్భంగా వివరించనున్నారు.

## మీరే సైనికులు.. కొట్లాడి గెలవాలి

**సోషల్ మీడియాలో కాదు ప్రజల్లోకి వెళ్లండి.. ప్రతిపక్షాల అవాస్తవాలను తిప్పి కొట్టండి**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోటీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**



**హైదరాబాద్:** యూత్ కాంగ్రెస్ నాయకులే సైనికులని...పార్టీని రక్షణ కవచంలా కాపాడాల్సింది వారేనని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. యూత్ కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ మంచి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. శనివారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీభవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన స్థానం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రచారం చేయడంలో యూత్ కాంగ్రెస్ తగిన పాత్ర పోషించలేకపోతోందన్నారు. సోషల్‌మీడియా మీద యూత్‌కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ చేయాలని, మరింత ఉత్తేజపూరితంగా ముందుకెళ్లాలని సూచించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో ప్రతిపక్షాలు ఏఐ టెక్నాలజీతో అనైతికంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

**నేను, మహేశ్‌గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి ఎదిగిన వాళ్లమే: మంత్రి పొన్నం**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తనతోపాటు మహేశ్‌గౌడ్ కూడా ఎన్ఎస్‌యూఐ, యూత్‌కాంగ్రెస్ నుంచి ఎదిగిన వారమేనని చెప్పారు. ఓపికగా కష్టపడి పనిచేయాలని, కొట్లాడి గెలవాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లోకి వెళ్లేందుకు సోషల్‌మీడియా ఒక్కటే అస్త్రం కాదని, ప్రజల్లోకి నేరుగా వెళ్లడం ద్వారా వారికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై మరింత అవగాహన కల్పించాలని కోరారు. అవాస్తవ ప్రచారాలను తిప్పికొట్టాలని, రాజీవ్ యువవికాసం లాంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.సంపత్‌కుమార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సురభి ద్వివేది, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి శ్రవణ్‌రావు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెలగద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందే జాగ్రత్త పడాల్సింది

**ఆ 400 ఎకరాలు తమవి కావనిహెచ్‌సీయూతో ప్రకటన చేయించాల్సింది**

**మీనాక్షి నటరాజన్‌తో భేటీలో వర్సిటీ ఎన్ఎస్‌యూఐ నేతలు**

**బెంగళూరు వర్సిటీ తరహాలో బయోపార్కు అభివృద్ధి చేయాలని సూచన**

**అన్ని విషయాలు మంత్రుల కమిటీకి చెప్తానన్న మీనాక్షి..**

**వర్సిటీ ఎన్ఎస్‌యూఐ విభాగం అధ్యక్షురాలికి షోకాజ్ సరికాదని వ్యాఖ్య**



**హైదరాబాద్:** 'ఆ 400 ఎకరాల భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంది. మార్చి రెండో వారంలోగా ఆ భూమిపై హక్కుల్లేవని యూనివర్సిటీ చేత అధికారికంగా చెప్పించి ఉంటే ఇంత అలజడి రేగేది కాదు. ఇప్పుడు పరిస్థితి చేయి దాటినందున విద్యార్థుల వాదనను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకెళ్తే బాగుంటుంది'అని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్‌యూఐ నేతలు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు సూచించారు. అలాగే పోలీసులు అత్యుత్సాహంతో విద్యార్థులను ఇబ్బంది పెట్టడం, కేసులు పెట్టడంతోపాటు ప్రభుత్వ వాదనను యూనివర్సిటీ రిజిస్ట్రర్ వ్యతిరేకించడంతోనే సమస్య మొదలైందన్నారు. శనివారం గాంధీ భవన్‌లో హెచ్‌సీయూకు చెందిన ఎన్ఎస్‌యూఐ నేతలతో మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, చల్లా వంశీచందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, సెంట్రల్ వర్సిటీ అధ్యక్షురాలు నేహా జయరాజ్, రచనారెడ్డి, ప్రభాకర్, షరీఫ్, శ్రీరామ్, మాజీ విద్యార్థి నేత బైకాని లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ వాదనలను మీనాక్షికి వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని వర్సిటీ వర్గాల నుంచి అధికారిక ప్రకటన చేయించాలని కోరారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆమెకు సమర్పించారు. అన్ని విషయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ దృష్టికి తీసుకెళ్తానని.. విద్యార్థులు ఆందోళన చెందొద్దని మీనాక్షి భరోసా ఇచ్చారు.

# ఇంటికెళ్లి.. ఫైలుపై సంతకం చేయించుకొని రండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. కానీ, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి బాధ్యతలు చూస్తున్న కీలక ఐఏఎస్ అధికారి.. మంత్రి నిర్వహించిన సమావేశానికి దూరంగా ఉండటమే కాకుండా మంత్రి ఓఎస్డీలు చేసే ఫోన్ కూడా ఎత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఆయన స్థానంలో కొత్త అధికారిని నియమించాలంటూ మంత్రి ఉత్తమ్ ప్రభుత్వాన్ని కోరినట్లు కూడా తెలిసింది.

**ఛత్తీసగఢ్ నుంచి ఎన్‌వోసీ తెప్పించండి..**

సమ్మక్కసాగర్ బ్యారేజీకి ఛత్తీసగఢ్ నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) తెప్పించుకోవాలని, దీనికోసం అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని సమీక్ష సందర్భంగా మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఈ ఎన్‌వోసీ తెచ్చుకుంటేనే సమ్మక్కసాగర్‌కు క్లియరెన్స్‌లు ఇస్తామని కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) తేల్చిచెప్పగా.. దాదాపు రెండేళ్లకు పైగా ఎన్‌వోసీ అంశం తేలడంలేదు. ఇక గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతోపాటు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై సుప్రీంకోర్టులో కేసు వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. దీనిపై ఆదివారం హైదరాబాద్‌కు రానున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో ఉత్తమ్ సమావేశం కానున్నారు. ఇదిలా ఉండగా.. కడెం, లోయర్ మానేరు, భద్రకాళి చెరువుల్లో ప్రస్తుతం జరుగుతున్న పూడికతీత పనులను ఇతర రిజర్వాయర్లకు విస్తరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జూరాల, నిజాంసాగర్, ఎస్ఆర్ఎస్పీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో కూడా పూడికతీత చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. మరోవైపు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తొలిదశను రానున్న డిసెంబరుకల్లా పూర్తి చేసి, నార్లాపూర్‌లో 6.40 టీఎంసీలు, ఏదులలో 6.55 టీఎంసీలు, వట్టెంలో 16.70 టీఎంసీలు, కరివెనలో 19 టీఎంసీల నీటిని నిల్వ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ పథకంపై ఆయన ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. నార్లాపూర్-ఏదుల



రిజర్వాయర్‌కు నీటిని తరలించే ప్యాకేజీ-3లోని కెనాల్ పనులను రానున్న అక్టోబరు కల్లా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇక నార్లాపూర్, ఏదుల, వట్టెం పంపింగ్ కేంద్రాల వద్ద 400 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి వీలుగా రూ.262 కోట్లను తెలంగాణ ట్రాన్స్‌కోకు విడుదల చేశామని చెప్పారు. ఆయా పంపింగ్ స్టేషన్ ల వద్ద సబ్‌స్టేషన్‌ల నిర్మాణం పూర్తి చేసి, రానున్న జూలైలో పంపుల డ్రై రన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ఔట్‌లెట్‌లో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌కు అనుమతించం..**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ఔట్‌లెట్ (మన్నెవారిపల్లి, అచ్చంపేట) నుంచి కూడా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో టన్నెలింగ్‌కు అనుమతించాలని జయప్రకాష్ అసోసియేట్స్ (జేపీ) ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిని మంత్రి ఉత్తమ్ తిరస్కరించారు. తమిళనాడులోని పోర్ట్ నుంచి బేరింగ్‌లు వస్తున్నాయని, వాటిని టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)కు బిగించి.. టన్నెలింగ్ చేయాలని ఆదేశించారు. టీబీఎం ద్వారా టన్నెల్ తవ్వకానికి నిధులిచ్చాక.. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌కు ఎలా అంగీకరిస్తామని ప్రశ్నించారు. శ్రీశైలం (దోమలపెంట) నుంచి టన్నెల్ ఇన్‌లెట్ వైపు ఫిబ్రవరి 22న సొరంగం పైకప్పు కూలడంతో టీబీఎం పూర్తిగా దెబ్బతిన్నది. ప్రస్తుతం దాని విడిభాగాలను సొరంగం నుంచి బయటికి తీస్తున్నారు. ఇన్‌లెట్‌లో మళ్లీ టీబీఎం ద్వారా టన్నెలింగ్ చేసే పరిస్థితి లేకపోవడంతో.. ఇకపై డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకం చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు ముఖ్యమంత్రి, మంత్రి కూడా అనుమతినిచ్చారు. అయితే ఔట్‌లెట్ వైపు కూడా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో టన్నెలింగ్ చేస్తామని నిర్మాణ సంస్థ ప్రతిపాదించగా.. దీనిని మంత్రి తోసిపుచ్చారు.

**సీఎం పర్యటన ఉండగా అమెరికా ఎలా వెళ్తావు?**

సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనుండగా.. తాను వ్యక్తిగత పనుల నిమిత్తం అమెరికా వెళ్తున్నానని, అనుమతినివ్వాలని కొత్తగూడెం చీఫ్ ఇంజనీర్ మంత్రి ఉత్తమ్‌ను కోరారు. అయితే, 'సీఎం పర్యటన పెట్టుకొని అమెరికా ఏ విధంగా పోతావు?' అని మంత్రి ప్రశ్నించారు. దాంతో సదరు సీఈ బాధపడినట్లు తెలిసింది.

**రెండు ఈఎన్‌సీ పోస్టుల భర్తీ కోసం ప్రతిపాదనలు**

నీటిపారుదల శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. మార్చి 31న ఈఎన్‌సీ(ఓఅండ్ఎం)గా పనిచేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి పదవీ విరమణ చేయగా.. అదేరోజు చీఫ్ ఇంజనీర్(మైనర్ ఇరిగేషన్)గా పనిచేస్తున్న సీఎసఎస్ చంద్రశేఖర్ కూడా రిటైరయ్యారు. దాంతో ఈఎన్‌సీ(అడ్మిన్)గా కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీసగా పనిచేస్తున్న అంజద్ హుస్సేన్‌కు, ఈఎన్‌సీ(ఓఅండ్ఎం)గా ఆదిలాబాద్ సీఈగా పనిచేస్తున్న టి.శ్రీనివాసకు బాధ్యతలు అప్పగించేందుకు, సెలవులో ఉన్న వనపర్తి చీఫ్ ఇంజనీర్ రఘునాథరావును సీఈ(మైనర్ ఇరిగేషన్)గా నియమించడానికి వీలుగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. మరోవైపు ఈఎన్‌సీ(జనరల్) కార్యాలయంలో ఎస్ఈ(టెక్నికల్)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బస్వరాజును ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఐడీసీ) ఎండీగా నియమించాలని ప్రతిపాదించారు.



## మీ తండ్లాట నాకు తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబెడితే దాన్ని నిలుపుకోవడం చేతగాక, ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక ప్రతిష్టను దిగజార్చారని మండిపడ్డారు. తెలంగాణ బాగోగుల పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు ఉన్నంత ఆవేదన, స్పృహ మరే ఇతర పార్టీకి ఉండదని పునరుద్ఘాటించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని స్పష్టం చేశారు. దశాబ్దాలపాటు పోరాటాలు చేసి నిరాశానిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజంలో స్వరాష్ట్ర చైతన్యాన్ని నింపి, రాష్ట్ర సాధనకోసం శాంతియుత పంథాలో ప్రజాపోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులదేనని తేల్చిచెప్పారు. తెలంగాణ సాధన తర్వాత ప్రజలు ఇచ్చిన ఆదరణతో తొమ్మిదిన్నరేండ్లు రాష్ట్రాన్ని జనరంజకంగా పాలించి, ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమ స్ఫూర్తితో సాగించిన బీఆర్ఎస్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. వ్యవసాయంతోపాటు సమస్త రంగాలు, సర్వవృత్తులు, సబ్బండ కులాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సేవ మహోన్నతమైనదని చెప్పారు. అంతటి చిత్తశుద్ధితో, పట్టుదలతో ప్రజలే కేంద్రంగా వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయడం ఒక బీఆర్ఎస్‌కే సాధ్యమని పేర్కొన్నారు. తాము కోల్పోయిందేమిటో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన ద్వారా ప్రజల అనుభవంలోకి వచ్చిందని చెప్పారు.

**వారం రోజులుగా సన్నాహక సమావేశాలు:** బీఆర్ఎస్ ఏర్పడి 25 సంవత్సరాలకు చేరుకున్న నేపథ్యంలో ఈ నెల 27న వరంగల్ జిల్లాలో పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహించాలని అధినేత కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించి, ఆ దిశగా చర్యలు మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు, ఆయా జిల్లాల పార్టీ ముఖ్యనేతలతో వారం నుంచి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వరంగల్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహించారు. శనివారం ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలతో అధినేత సమావేశమయ్యారు. రజతోత్సవ సభను విజయవంతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ, తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. చివరి రోజు కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్య నేతలు, పాల్గొన్నారు.

## నైజీరియాకు డ్రగ్స్ సొమ్ము

**అమెరికాలో దందా చేసినా భారత్ ద్వారానే హవాలా**

**నైజీరియాకు రూ.125 కోట్లు అక్రమంగా తరలింపు**

**ఇద్దరు నైజీరియన్స్, ఒక ఫారెక్స్ ఏజెంట్ అరెస్టు**

**ముఠా ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తేనే డ్రగ్స్ కట్టడి**

**టీజీఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడి**

**హైదరాబాద్:** మన దేశంతోపాటు విదేశాల్లో నిషేధిత మాదకద్రవ్యాల విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును గుట్టు చప్పుడు కాకుండా విదేశాలకు తరలిస్తూ మనీలాండరింగ్‌కు పాల్పడుతున్న నైజీరియన్ ముఠా గుట్టును తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీఏఎన్‌బీ) పోలీసులు రట్టు చేశారు. గత ఏడేళ్లలో ఈ ముఠా రూ.125 కోట్లు అక్రమంగా విదేశాలకు తరలించినట్లు గుర్తించారు. ఈ కేసు వివరాలను టీజీఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య టీజీఏఎన్‌బీ ఎస్పీలు రూపేశ్, రఘువీర్‌తో కలిసి శనివా రం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ముఠాలోని ఇద్దరు నైజీరియన్లతోపాటు ఒక ఫారెక్స్ ఏజెంట్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. బ్లెస్సింగ్ అలియాస్ జో అనే మహిళ హైదరాబాద్‌లోని నైజీరి యన్ డ్రగ్స్ ముఠా కింగ్‌పిన్ ఎబుకా సుజీ సోదరుడు కేలేశీకి ఇచ్చేందుకు ఢిల్లీ నుంచి 200 గ్రాముల కొకైన్ తీసుకువస్తుండగా 2024 జూలైలో టీజీఏఎన్‌బీ అధికారులు పట్టుకున్నారు. ఆమెను విచారించగా ఈ ముఠా డొంకంతా కదిలింది. డ్రగ్స్ ఆర్డర్ తీసుకోవడం, డబ్బు అందిన విషయాన్ని నిర్ధారించు కోవడం, ఒక ప్రదేశంలో డ్రగ్స్‌ను వదిలి..వాటి ఫొటో, లొకేషన్‌ను కస్టమర్‌కు చెప్పి.. డ్రగ్స్ వారికి చేరవేయడం వరకు అన్నింటికీ వాట్సాప్‌ను వినియోగిస్తున్నట్లు గుర్తించారు.

కింగ్‌పిన్ ఎబుకా సుజీ ఆదేశాలతో డ్రగ్స్‌ను స్థానిక కస్టమర్లకు చేర్చడంలో కెలెశీకి ఎమ్మా, బిగ్‌జో సహకరించేవారు. ఎబుకా సుజీ తన డ్రగ్స్ దందాను అమెరికాలోనూ మొదలు పెట్టినట్లు గుర్తించారు. యూఎస్ కస్టమర్ల నుంచి డబ్బును నేరుగా తీసుకోకుండా తొలుత ఇండియాకు తరలించి ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు ఈ ముఠా తరలిస్తోంది. యూఎస్ నుంచి డబ్బును భారత్‌కు చేర్చేందుకు పాత మలక్‌పేటకు చెందిన మహ్మద్ మతీన్ సిద్ధిఖీ అనే ఫైన్ మల్టీ సర్వీసెస్ ప్రొప్రైటర్ సహకారం తీసుకునేవారు. మతీన్ తనకున్న పరిచయాలతో గోయమ్ ఫారెక్స్‌కు చెందిన ఆనంద్ జైన్ ద్వారా అమెరికాలోని పలువురు భారతీయుల బ్యాంకు ఖాతాలు సేకరించాడు. డ్రగ్స్ అమ్మగా వచ్చిన సొమ్మును ఆ ఖాతాల్లో వేయించి భారత్‌లోని వారి బంధువుల ద్వారా ఇక్కడ తీసుకునేవారు. ఆ డబ్బును ముంబైకి వస్త్ర వ్యాపారం కోసం వచ్చే నైజీరియన్ వ్యాపారులు డానియల్, మాలిక్, స్టాన్లీల ద్వారా నైజీరియాకు తరలించేవారు. ఇలా ప్రతిదశలోనూ ఎవరికి వారు కమీషన్లు తీసుకుంటూ దందా చేస్తున్నారు.

## ఫేక్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

దారితీసేలా ఇదే తీరిలో సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తులో యుద్ధాలు జరిగే ప్రమాదం ఉంటుంది. ఏఐతో తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారి లాంటివి'అని పోలీసు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**అప్పుడు లేని వివాదం ఇప్పుడెందుకు?**

'కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లోని భూముల్లో గత 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతోపాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు భవంతులు, అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ భవనాలు నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదు'అని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందన్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.

## విమానయాన సేవలకు సిద్ధంగా ఆదిలాబాద్ విమానాశ్రయం...

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. 2021లో నాటి పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసినప్పటికీ గత బీఆర్ఎస్ సర్కార్ నుంచి స్పందన కరువైందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దాన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా వివిధ కారణాలతో రక్షణశాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి.

## బీఆర్ఎస్‌ను మించిన దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అట్టడుగువర్గాల ఆణిముత్యం జగ్జీవన్‌రాం అని సంజయ్ కొనియాడారు. 'కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ. అంబేద్కర్‌ను పార్లమెంటులో అవమానించి మంత్రి పదవికి రాజీనామా చేయించింది. డుప్లికేట్ గాంధీలకు భారతరత్న ఇచ్చిన కాంగ్రెస్ పాలకులు అంబేద్కర్‌ను మాత్రం విస్మరించారు. ప్రధాని అయ్యే అర్హత ఉన్న నేత జగ్జీవన్‌రాం. కానీ, దళితుడికి అవకాశం ఇవ్వవద్దన్న కుట్రతో నాడు ఇందిర ఎమర్జెన్సీ విధించింది' అని సంజయ్ ఆరోపించారు.

## బీజేపీ సమావేశంలో ఈటెల ఆసక్తికర వ్యాఖ్యలు

**మేడ్చల్:** జిల్లా బీజేపీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం.. పని చేసేటప్పుడు కూడా ఉండాలని బీజేపీ శ్రేణులకు చురకలంటించారు. పార్టీలో అటెండెన్స్ సిస్టం ఉండొద్దని, చేతులు ఎత్తే పద్ధతి ఉండొదన్నారు ఈటెల. ఇది ఇన్సల్ట్ చేసే పద్ధతి అని ఈటెల పేర్కొన్నారు. 'పదవుల్లో పొందిన వారు కష్టపడి పార్టీ కోసం పని చేయాలి. ఆరాటం అనేది రెండు విషయాల్లో ఉండాలి. ఒక వేళ పదవులు పొంది.. పని చేయకపోతే వారు రాజీనామా చేయండి. ఇందులో రాజీపడే ప్రసక్తే లేదు. డివిజన్ అధ్యక్షుడు ఆపైన నాయకులు 24 గంటలు అందుబాటులో ఉండాలి. అలా ఉండకపోతే పార్టీకి రాజీనామా చేయండి. ఈ రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమేనని చర్చ జరుగుతోంది. దానిని అందిపుచ్చుకునేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి' అని ఈటెల పేర్కొన్నారు.




# ఘనంగా పటేల్ యూత్ ఫోర్స్ రెండవ వార్షికోత్సవ వేడుకలు

సోమాజిగూడ (వాయిస్ టుడే): పటేల్ యూత్ ఫోర్స్ ద్వితీయ వార్షికోత్సవ సభ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే మున్నూరుకాపుల జనాభా 40లక్షలకు పైగా ఉందని, ప్రస్తుతం 50లక్షలకు పైగా ఉంటుందన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరుకాపులు కేవలం 13 లక్షలు మాత్రమే ఉన్నట్లు లెక్కలు చూపించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కులగణనలో సైతం తమకు న్యాయం జరిగిందని, అనేక మంత్రి పదువులు, ఎమ్మెల్యే, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్ పదువులు దక్కాయన్నారు. కోకాపేటలో రూ.500 కోట్ల విలువైన 5 ఎకరాల భూమిని కేటాయించి ఆత్మగౌరవ భవన నిర్మాణం చేపట్టిందని గుర్తు చేశారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణనలో లక్షలాదిగా తమ సామాజికవర్గాన్ని మాయం చేశారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఇవ్వకపోగా, ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్నూరుకాపులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, రాజకీయంగా అణచివేసేందుకు ప్రభుత్వం ఈ కుట్రజేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధభేరి ప్రకటిస్తున్నామని, మే నెలలో పది లక్షల మందితో సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్స్లో మున్నూరుకాపు గర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 13న నెక్లెస్రోడ్లోని




జలవిహార్లో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, 15న వేములవాడ మున్నూరుకాపు సత్రంలో పోస్టర్ల ఆవిష్కరణ జరుగుతుందన్నారు. మున్నూరుకాపు గర్జన సన్నాహక కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్లు కొత్త లక్ష్మణ్ పటేల్, చందు జనార్ధన్ పటేల్ మాట్లాడుతూ బీసీ జనాభాలో అత్యధికంగా మున్నూరు కాపులు ఉన్నారని, 45 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజక వర్గంలో 40 వేల మంది ఉంటారన్నారు. తలుచుకుంటే పాలక ప్రభుత్వాల గెలుపోటములను నిర్ణయిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులను రాజకీయంగా అణచివేసేందుకే కులగణన లో లెక్కలు తగ్గించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కాపులు, మున్నూరు కాపుల సంఖ్య సుమారు 60 లక్షల వరకు ఉంటుందన్నారు ఆయా సామాజిక వర్గాలు రాజకీయంగా పోటీ రావద్దని ఉద్దేశంతోనే సంఖ్య తగ్గించారన్నారు. మే నెలలో చేపట్టే మున్నూరు కాపు గర్జనతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. ఆనంతరం పటేల్ గెజిట్, హైదరాబాద్ బాలకబాలికల సాధించుకుంటామని, మే నెలలో జరిగే మున్నూరుకాపు గర్జనలో లక్షలాదిగా హాజరుకావాలని సభ్యులు తీర్మాణించారు. ఈ సభలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్. వేణుగోపాల నాయుడు, మున్నూరుకాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ కుమార్, మహిళా అధ్యక్షులురాలు బండి పద్మ, సంఘం భద్రాచలం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బాపట్ల మురళీ, అరుణ్ కుమార్, వెంకట్ దాదే, సంధ్యారాణి, శ్రీలత పటేల్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ పటేల్, యూత్ ఫోర్స్ కన్వీనర్ తోట సాయిచరణ్, స్పోర్ట్స్ కన్వీనర్ నిఖిల్, ఐటీ కన్వీనర్లు మధు, ప్రణవ్, అఖిల్ పటేల్, అభిషేక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు..భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు.. ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో జేమ్స్, ప్రేమ్ కుమార్, డి.రవీందర్, విజయ్ భాస్కర్, సిద్దయ్య, దేవయ్య, నర్సింలు, యాదగిరి, సత్యనారాయణ మరియు దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతు బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు.భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు..ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ , 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మరియు దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి : రాజ్ కుమార్ రెడ్డి

### బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ కు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో యువత పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. నివాళులు అర్పించిన వారిలో ఆదిరాల రమేష్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహంపై నివాళలు

జూబ్లీహిల్స్ 5 ఏప్రిల్ (వాయిస్ టుడే): డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ భారతదేశ మాజీ ఉప ప్రధాని గారి జయంతి పురస్కరించుకొని బోరబండ డివిజన్ సైట్ 3 వీకర్ సెక్షన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్. టి.ఎస్ బోరబండ డివిజన్ అధ్యక్షుడు మరియు హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ మరియు హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోటిక మహేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అన్ని పార్టీల ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. ఇందు సందర్భంగా చంద్రశేఖర్ మరియు బొటిక మహేష్ గారిని దళిత నాయకులు సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కృష్ణమోహన్ , విజయకుమార్ , కుమార్ ,యూసుఫ్ ,%ూణ% మధు,దేవమని , రజియా, బాబురావు, పి యాదగిరి పరమేష్, డేవిడ్, రాఘవేంద్ర ,జయంత్ , గడ్డం యాదగిరి, మంగళ సత్తి, వీరేష్ , పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి సంబరాలు

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 5( వాయిస్ టుడే): రహమత్ నగర్ డివిజన్లోని.. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి సంబరాలు.. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించిన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మరియు నాయకులు స్థానిక ప్రజలు సీఎం రెడ్డి కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ గారు. బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టిన జగ్జీవన్ రామ్ గారు దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విదంగా వ్యవహరించారు అని అన్నారు...



## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

జూబ్లీహిల్స్ 5 ఏప్రిల్ (వాయిస్ టుడే ): బోరబండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరికలు.. .ప్రజా ప్రభుత్వపు అభివృద్ధి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.. మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆదేశాలతో డివిజన్ ప్రెసిడెంట్ బండారి అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, ఎండీ. యూసుఫ్, ముంతాజ్ బేగం, తహసిన్ బేగం, బి.ఈశ్వరమ్మ, బాషపాక సురేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు... ఈ కార్యక్రమంలో కాసుల మహేష్ గౌడ్, సయ్యద్ ఖయ్యుమ్,ఖలీల్, మున్నా,గోపాల్ రెడ్డి,నజీర్ తదితరులు పాల్గోన్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి నుండి (సీఎంర్ఫ్) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . బాచుపల్లి వాసులు కసి బాల రాజు - రూ . 60,000/- ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు కొమరమ్మా యాదవ్ శనిగల రూ . -60,000/- , రమేశ్వరపు వెంకట సూర్య కుమారి రూ . -60,00/-, టేకుముడి శాంతి ప్రియ - రూ . 60,000/-, 125 డివిజన్ వాసులు సంభోజు మురళి చారి రూ -60,000/- , రాముని విజయ రూ -40,000/-, నర్సింహా రెడ్డి రూ - 47,500/-, 126 డివిజన్ వాసులు దుక్కిపాటి కరుణాకర్ రావు రూ . 60,000/-,127 డివిజన్ వాసులు నమ మంజుల రూ . 23,500/-, సూరారం మొహమ్మద్ నూర్ధన్ 14,000/-, పట్ల రాజి రెడ్డి రూ . 60,000/- సీఎంర్ఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ మరియు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కోవా లక్ష్మణ్‌ని, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిస్తున్న రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ పటేల్,మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు మండవ శ్రీశైలం పటేల్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దాదె వెంకట్ పటేల్, మున్నూరు కాపు సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి పటేల్, గద్వాల అమర్నాథ్ పటేల్, యూత్ ఫోర్స్ స్టేట్ కోఆర్డినేటర్ తోట సాయిచరణ్ పటేల్,వరంగల్ జిల్లా కన్వీనర్ ఆకుల వెంకటేష్ పటేల్ తదితరుల దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## కుత్బుల్లాపూర్‌లో నూతన సిసిరోడ్డుకు శంకుస్థాపన

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి పాల్గొనడంతో కాలనీ ప్రజల్లో హర్షం**

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 125 డివిజన్ (గాజులరామారం) లోని ఆర్‌కే లే ఔట్ కాలనీ లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న లిటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రజాపాలనలో అన్నీ వర్గాల ప్రజా సమస్యలు తీరుస్తూ మన మహానగర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నందుకు కాలనీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ అధ్యక్షులు లాయక్,శఫి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు అంజలి యాదవ్ మరియు డివిజన్ ముఖ్య నాయకులు,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



## హైడ్రా కమిషనర్ వచ్చిన లెక్కేలేదు అంటున్న కబ్జాదారులు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి 2రోజులు గడవక ముందే గాజులరామారం డివిజన్ లోని సర్వే నెంబర్ 325లో పట్టపగలే నిర్మాణాలు చేయిస్తున్న కబ్జాదారులు.ఇంత భయం లేకుండా నిర్మాణాలు చెయ్యడానికి కారణం అధికారులు కబ్జాదారులను అరెస్టు చేసి జైలు కు పంపకుండా వాళ్ళు,లేక వాళ్లకు మద్దతు ఇచ్చే నాయకులు,అధికారుల కు లొంగడమే కారణమని ఇప్పటికైన అధికారులు తుతుమంత్రాంగ చర్యలు తీసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వచ్చే వారం ఈ అధికారుల పైన కలెక్టర్,హైడ్రా కమిషనర్ సిపిఐ గా పిర్యాదు చేస్తామని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు.



## మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా ఘన నివాళులు

**బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం స్వాతంత్ర సమరయోధులు, దళిత జన బాంధవులు మాజీ ఉప ప్రధాని డా "" బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గురజాల రమేష్ మరియు గురూజాల బాలకృష్ణ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొని మూసాపేట్ గుడ్స్ షెడ్ రోడ్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీహార్ రాష్ట్రం లోజన్మించిన బాబు జగ్జీవన్ రామ్ భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. సామాజిక న్యాయం సమానత్వం కోసం, ముఖ్యంగా అణచివేతకు గురైన వారి కోసం పోరాడారు భారత రాజ్యాంగ సభ సభ్యుడు భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు. దళితుల హక్కులు వారి సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కృషి చేశారు. లోక్‌సభకు ఎన్నికై కేంద్ర మంత్రి గా వివిధ క్యాబినెట్ పదవులను నిర్వహించారు. అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తుగా భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌ను ప్రదానం చేసింది భారత రాజకీయాలు, సామాజిక న్యాయం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషిని నేటికీ అందరు గుర్తు చేసుకుంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమం అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు ఎల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, జోజమ్మ, గణేష్ యాదవ్, గోకర్ల లక్ష్మి నారాయణ, ఉప్పు మల్లేష్, ఎండీ నయీమ్, పి. సాయిరాం, ఎండీ పాషా, గణపతి రావు, మోహన్ రావు, ఆనంద్ రావు, లక్ష్మి, పుష్పలత, ఈశ్వరమ్మ, నభి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి గిట్టుబాటు ధర, పంటలకు బీమా కల్పించి నష్ట పరిహారం చెల్లించాలి

**ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ చేయరాదు: జస్టిస్ చంద్రకుమార్....**



సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో పంటలు కోతకు వచ్చే సమయానికి నీటి కొరత తో పంటలు ఎండిపోతున్నాయనీ రైతులు తీవ్ర ఆవేదనతో వున్నందున తక్షణమే ప్రభుత్వం సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఓర్సు ఇంద్రసేన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అధితి గా పాల్గొని ప్రసంగించారు..డా. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి సరియైన గిట్టుబాటు ధరను ఇవ్వాలనీ, పంటలకు బీమా కల్పించి నష్ట పరిహారం చెల్లించి రైతుల ఆత్మహత్యలను నివారించాలనీ కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వాలు కల్తీ విత్తనాల పరిశ్రమలపై ఉక్కుపాదం మోపి, కల్తీ విత్తనాల తయారీ దారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల నుండి ఎట్టి పరిస్థితుల్లో ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ చేయరాదనీ, తప్పని పరిస్థితిలో భూసేకరణ చేయాల్సి వస్తె భూసేకరణ చట్టం 2013 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూసేకరణ చట్టం 2013 కు చేసినటువంటి సవరణలను (రైతుల భూములు కంపనీల కోసం సేకరించేటప్పుడు అట్టి రైతు అంగీకారం అవసరం లేదు) వెంటనే రద్దు చేయాలన్నారు. హెచ్సీయూ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలనీ అన్నారు. రైతు సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భావ సారూప్యంగల ప్రజా సంఘాల తో, రాజకీయ పార్టీలతో కలిసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి, ప్రో. వినాయక రెడ్డి, న్యాయవాది సరస్వతీ, రైతు సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి ఒంగూరు నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్నాటి మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి సోమిడి శ్రీనివాస్, ఏలేశ్వరం వెంకటేష్, మేడీభావి ప్రభానంద్, వివిధ రైతుసంఘం నాయకులు, ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన వారు బాబు జగ్జీవన్ రామ్

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్...**



సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన వారు డా. బాబు జగ్జీవన్ రామ్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం రోజు ముషీరాబాద్ నియోజకవర్గం లోని పలు డివిజన్ల లలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర సమర యోధుడి గా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్ష తో సేవలందించిన వారు మన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కవాడిగూడ డివిజన్ ఇంద్ర పార్క్ చౌరస్తాలో, గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ లో, బోలకపూర్ డివిజన్ రంగానగర్, ఇంద్రానగర్లో, అడిక్మెట్ డివిజన్లో, ముషీరాబాద్ డివిజన్ మోహన్ నగర్ కమిటీ హాల్ దగ్గర, రాంనగర్ డివిజన్ హరి నగర్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ప్రెసిడెంట్లు, వల్లాల శ్యామ్ యాదవ్, రాకేష్ కుమార్, వై. శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, కార్యదర్శులు, సాయి కృష్ణ, సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మల్లాపూర్‌లో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): కుల రహీత సమాజం కోసం పాటు పడిన బడుగు బలహీన వర్గాల బంధవుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఆ మహానీయుడి స్మృతి వేడుకలను మాల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా వద్ద అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షులు యెడల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిట సభ్యులు, వెంకట్ ప్రసాద్,ఎల్లేష్,శివ మురళి, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, అంబటి శ్రీను, ప్రభాకర్ గౌడ్, రవీందర్, రాజు , రమేష్, సుందర్, వీర చారీ యాదయ్య సుధాకర్, హరిత, శాంత పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, జివిఆర్**

కూకట్ పల్లిబీఏప్రిల్ 5(వాయిస్ టుడే): భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ చౌరస్తా లో బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ కాలనీ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ లో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో కలిసి జాగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

కూకట్ పల్లి, ఏప్రిల్ 5(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలి పారు. ఈ యొక్క కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరిలి లినాయుడు పాల్గొన్నారు.





## డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, ఏప్రిల్ 5(వాయిస్ టుడే) తెలంగాణ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఆదిమల్లు రాము రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్ మరియు సభ్యుల ఆహ్వానం మేరకు నర్సాపూర్ క్రాస్ రోడ్డు బాలానగర్ వద్ద జరిగిన బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగ కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహమునకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గడ్డం నాగరాజు కిషోర్, బోగాది వెంకటేశ్వరరావు, వేముల మహేష్, జెన్నేసునీల్, పోతుల నరేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కళ్యాణ్ నగర్ అధ్యక్షుడు వంగల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర పాలకుల బాటలో నడుస్తున్న తెలంగాణ పాలకులు

**టీజీఐఐసీకి కేటాయించిన భూమిని తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలి**

**భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థుల పై అణచివేత చర్యలు నిలిపివేయాలి**

**డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్....**

**డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్...**



సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి కేటాయించడం అన్యాయమని, ఆ భూమిని తిరిగి వెంటనే యూనివర్సిటీకి అప్పగించాలని, యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న అనైతిక చర్యలు వెంటనే నిలిపివేయాలని డెమొక్రటిక్స్ ఆల్ టీచర్స్ అసోసియేషన్, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ లు డిమాండ్ చేశాయి. శనివారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డాటా) డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఏ)ల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పలువురు విద్యార్థులు, ప్రొఫెసర్లు, వక్తలు, పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం 2324 ఎకరాల భూమిని కేటాయించిందని, పార్లమెంట్ చట్టం ప్రకారం అప్పుడు రాష్ట్రపతి ఉత్తర్వుల భాగంగా యూనివర్సిటీ కేటాయించిన భూమిని కేవలం విద్యారంగ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని ఇతరత్రా ఉపయోగించకూడదని పేర్కొన్నారన్నారు. గతంలో హైదరాబాద్ పట్టణానికి దూరంగా ఏర్పడిన హెచ్సీయూ కాలం గడిచిన కొద్దీ అది పట్టణ కేంద్రానికి మధ్యలోకి వచ్చిందని యూనివర్సిటీ భూములపై ప్రైవేట్ పెట్టుబడిదారులు కన్ను పడిందని, నాటి ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంత పై కొనసాగించిన వివక్ష అణిచివేత చర్యలు ఫలితంగా హెచ్ సి యు భూములు రకరకాల కంపెనీలు ప్రైవేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించడానికి 2004వ సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం 400 ఎకరాలు భూమిని ఐఎంజి భారత్ అనే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి కేటాయిస్తూ చేసుకున్న ఒప్పందంని వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2006లో రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ సంస్థ కోర్టు వెల్లగా, న్యాయస్థానం ప్రభుత్వం నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పునిచ్చాయని, తదనంతరం అట్టి భూమిని ఎస్సీకి అప్పగించాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంచె చేను మేసినట్లుగా యూనివర్సిటీ భూములను టీజేఐఐసీకి అప్పగించి ఐఐటి పరిశ్రమలు అభివృద్ధి చేస్తామని బుకా ఇస్తున్నదని అన్నారు. విద్యారంగా అభివృద్ధి కోసం భవిష్యత్తు తరాల అవసరాల కోసం యూనివర్సిటీ భూములను కాపాడాల్సిన బాధ్యత అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 400 ఎకరాల భూములను యూనివర్సిటీ కి తిరిగి అప్పగించాలని, యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న అణచివేత చర్యలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భూములు రక్షించుకోవడానికి ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, పెద్ద ఎత్తున కాలి సంగటిత పోరాటం చేయవలసిన అవసరం ఉందని గుర్తించి యూనివర్సిటీ విద్యార్థి పోరాతానికి పూర్తి సంఘీభావం మద్దతు తెలుపుతున్నామన్నారు.



## హ్యూమన్ రైట్స్ లోకాయుక్త న్యాయమూర్తులు పదవులను భర్తీ చేయాలి

**న్యాయ శాస్త్ర విద్యార్థులు**

సికింద్రాబాద్, ఏప్రిల్ 0 5 (వాయిస్ టుడే ప్రతినిధి): గత 11 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న తెలంగాణ హ్యూమన్ రైట్స్, లోకాయుక్త న్యాయమూర్తుల పదవులను వెంటనే భర్తీ చేయాలనీ పలువురు న్యాయ శాస్త్ర విద్యార్థులు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. శనివారం రోజు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద న్యాయ శాస్త్ర విద్యార్థి కెవిన్ కృష్ణ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ మామిడి వేణుమాధవ్, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జహంగీర్, తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనుమల జగన్, రేడియో జాకీ, సోషల్ ఆక్టివిస్ట్ శేఖర్ పాషా లు హాజరై మాట్లాడారు. హ్యూమన్ రైట్స్ లోకాయుక్త లో పెండింగ్ ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, తెలంగాణలోనీ ప్రతి జిల్లాల పరిధిలో పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ (పిసిఏ) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో, జైలలో మానసిక స్థితిని అవగాహనపరిచే విధంగా సైకాలజిస్ట్ లను నియమించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాస్త్ర విద్యార్థులు నర్సిరెడ్డి, దినేష్, సుమేద్, ప్రశాంత్,తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ ఎడ్విన్ కేదాస్, తదితరులు పాల్గొన్నారు.




## భాష ఒక ఎంపిక మాత్రమే... అది బలవంతంగా రుద్ద కూడదు...

**ఇతర రాష్ట్ర పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు**

సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): భాష ఒక ఎంపిక మాత్రమేనని అది బలవంతంగా రుద్ద కూడదనీ ఇతర రాష్ట్రాలకు చెంది హైదరాబాద్ నగరంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు శనివారం రోజు ఇంద్ర పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న ఇతర రాష్ట్ర విద్యార్థులకు తెలుగు భాషను రెండో భాష గా నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో తెలుగును రెండో భాషగా పెట్టాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఆందోళన రేకెత్తించేయని అన్నారు. ముఖ్యంగా తెలుగు మాట్లాడనీ సమాజానికి చెందిన పిల్లలు తరచుగా మకామ్ మార్చే కుటుంబాలు ఈ విధానం వల్ల అనవసరమైన ఒత్తిడి కలిగిస్తుందని నష్టపోతున్నామని దీనికి వ్యతిరేకమన్నారు.

ప్రతి బిడ్డకు వారి విద్య వృత్తిపరమైన భవిష్యత్తు ప్రయోజనకరంగా ఉండాలని, నిర్దిష్ట భాషా నేర్చుకునేలా బలవంతం చేయకుండా ఎంచుకున్న భాష నేర్చుకున్న స్వేచ్ఛ ఉండాలని విశ్వసించారు. ఈ విధానం రాష్ట్రంలో మాట్లాడే భాషలు వైవిధ్యాన్ని దెబ్బతీసే విధంగా కలుపుకొని పోవు విరుద్ధంగా ఉందన్నారు, కలుపుకునే సామర్థ్యం పెంపొందించాలని బదులుగా భాషా ద్వారా మనల్ని వేరు చేస్తుందన్నారు, తెలుగు ద్వారా ప్రాంతీయ గుర్తింపు సంస్కృతి కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించామని అయితే తల్లిదండ్రులు విద్యార్థుల వారి విద్యా ఎంపికలు ముఖ్యంగా భాషా ఎంపికలను గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విధానాన్ని పున పరిశీలించాలని, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పెసలు పాటు కల్పించాలని డిమాండ్ చేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ




సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసేషియన్ వారి ఆధ్వర్యంలో సీతఫలమండి అంబేడ్కర్ విగ్రహం వద్ద కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మాట్లాడుతూ బాబుజీ' అని ముద్దుగా పిలువబడే బాబు జగ్జీవన్ రామ్ జీవితం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని ప్రతి ఏటా ఏప్రిల్ 5వ తేదీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవల్ని మరోసారి గుర్తు చేసుకుంటున్నాం అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని,వారి జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆమె కొనియాడారు. బాబుజీ జీవితం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని ఆమె కొనియాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసేషియన్ సభ్యులను సామల హేమ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసేషియన్ అధ్యక్షులు చంద్రశేఖర్, విద్యా సాగర్,ప్రసాద్, చలపతి, భాస్కర్, కరాటే రాజు, సుందర్, శైలెందర్, లలిత, లక్ష్మి మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ ఆవేదన సభ... మరియు చలి వేంద్రం ప్రారంభం



జూబ్లీహిల్స్ ఏప్రిల్ 05 (వాయిస్ టుడే): రహేమాత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్ లోని నాయి బ్రాహ్మణ ఆవేదన సభ... మరియు చలి వేంద్రం ప్రారంభబించిన రహేమాత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి.. వారు మాట్లాడుతూ గతం లో ఉన్న ప్రభుత్వం నాయి బ్రాహ్మనూలు కొందరు బూట్లు మోసిన వారికి మరియు కాళ్లు మొక్కిన వారికే లబ్ధిలు అందించినారు..కష్టాజీవులు ఎవరైయే ఉన్నారు వాళ్ళకి మా సహాయం ఉంటుందని కార్పొరేటర్ తెపిప్యారు.. రహేమాత్ నగర్ డివిజన్ నుండీ నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరి నాయి బ్రహ్మ అధ్యక్షుడిగా గంగా ప్రసాద్ ను నియమించిన స్థానిక కార్పొరేటర్..సి ఎన్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేవరకొండ నాగరాజు.. ప్రధాన కార్యదర్శి కే. నాగరాజు.. బస్తి అధ్యక్షుడు సంజీవ..మహేష్.. నాయకులు మన్సూర్.. అనంతయ్య.. సైయులు.. కేశవులు.. శ్రీను... గ్యానేశ్వర్. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల భద్రతతో పాటు పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తాం

**ఉత్తర మండల ట్రాఫిక్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజ్....**

సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజల భద్రత తో పాటు పర్యావరణానికి ప్రాధాన్యతను ఇస్తామని ఉత్తర మండల ట్రాఫిక్ జోన్ %×% ఏసిపి జి. శంకర్ రాజ్ చెప్పారు. శనివారం రోజు రహదారిలో ట్రాఫిక్ కు ఆటంకం కలిగిస్తున్న ఒక భారీ వృక్షాన్ని క్రేన్ సాయంతో తొవ్వించి మరొక స్థలంలో నటించారు. మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటా నుండి ప్యాట్నీ వైపు వెళ్ళే రహదారిలో ఉన్న ఒక చెట్టు ట్రాఫిక్ రద్దీ కి కారణమవుతూ, దాని కొమ్మలు ప్రయాణికులకు ప్రమాదంగా మారిన తరుణంలో సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొంది, ఆ చెట్టును విజయవంతంగా చారిత్రాత్మక మెహబూబ్ కాలేజ్ ప్రాంగణానికి తరలించారు. చెట్టు కొత్త ప్రదేశంలో పెరుగుదల కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ హరిత వారసత్వాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తామన్నారు. ఈ చెట్టు మార్పు ద్వారా బాట నుండి ప్యాట్నీ ఎక్స్ రోడ్ మధ్య ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ మార్గం అందుబాటులోకి వచ్చింది.



## నాచారం డివిజన్ బిజెపి నూతన అధ్యక్షుడిగా కొమ్మగల్ల నవీన్

సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): నాచారం డివిజన్ బిజెపి నూతన అధ్యక్షుడిగా కొమ్మగల్ల నవీన్ ఎన్నికయ్యారు. శనివారం రోజు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి జిల్లా ఎన్నికల అధికారి టి ఆచారి హాజరై నాచారం డివిజన్ కు నూతనంగా ఎన్నికైన బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ కి నియామకపత్రం అందజేశారు. ఈ సమావేశం లో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి శుభాష్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్ప రెడ్డి, సీనియర్ నాయకులు మీసాల చంద్రయ్య, తాడూరి శ్రీనివాస్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, ఉదయకిరణ్ రెడ్డి, నవీన్, బాలు తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మణికొండ శివ పూరి కాలనిలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించిన.. ఎమ్ ఆర్ పి ఎస్ అర్జున్. మాజీ కౌన్సెలర్ రామకృష్ణ . నార్సింగ్ అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ లక్ష్మి శ్రీ ఇతరులు పాల్గున్నారు.

# జార్జిరెడ్డి అమరత్వ యాదిలో సంస్మరణ సభలు

**ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కై విద్యార్థి లోకం పోరాడాలి...**

**జార్జిరెడ్డి పి డి ఎస్ యు**




సికింద్రాబాద్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ అరుణ తార, యువ మేధావి జార్జిరెడ్డి అమరత్వ యాదిలో ఏప్రిల్ 05 నుండి 15 వరకు జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంస్మరణ సభలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు శనివారం రోజు ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి , రాష్ట్ర సహాయ కార్యదర్శి మందా సురేష్ లు పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ దివంగత విద్యార్థి నేత జార్జి రెడ్డి అమరత్వ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పోరేట్ అనుకూల చర్యలు అమలు చేస్తున్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం సిలబస్ లలో భగత్ సింగ్ లాంటి జాతీయోద్యమ నేతల పేర్లను జాతీయ స్థాయిలో తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జార్జి రెడ్డి సామాజిక వివక్షలు, సాంస్కృతిక ఆధిపత్యాలు రద్దు కావాలని పోరాడారని గుర్తు చేశారు. జార్జి రెడ్డి, జంపాల, అమరవీరుల స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపనకు, ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. సంస్మరణ సభలు ముగింపుగా ఏప్రిల్ 15 న ఉస్మానియా యూనివర్సిటీ లో రాష్ట్ర స్థాయి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు జార్జి రెడ్డి అభిమానులు, ప్రగతిశీల ఉద్యమ శ్రేణులు, శక్తులు, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోరుకునే పౌర సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, సహాయ కార్యదర్శి కోటేశ్వర్, జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ నాయకులు సతీష్, సంతోష్, క్రాంతి, తిరుపతి, రంజిత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మోటకొండూరు మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.దొడ్డు బియ్యం వల్ల ఎక్కువగా వ్యాపారం జరుగుతుందని, ఉన్నవాడు తినే సన్న బియ్యాన్ని' పేదలు తినాలనే ఉదేశ్యం తో తెలంగాణ రాష్ట్ర లో ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిణీ చేస్తున్నారని,అందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రాం ఆశయాలు కొనసాగిస్తాం..

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 05: భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118,వ జయంతి సందర్భంగా ఖిలా వరంగల్ పడమరకోట సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గద్దల కుమార్ అధ్యక్షత వహించగా, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని,కార్యక్రమం లో మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టిన గొప్ప రాజకీయ చతురుడు, మహా జ్ఞాని, దేశ కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, అత్యున్నత సేవలందించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని, బహుజనులు ఈ దేశాన్ని పాలించిన నాడే వారికి నిజమైన నివాళి అని, అందుకోసం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఏకం చేసి వారిని చైతన్యవంతులుగా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ తొలి తరం నాయకులు పోలేపాక యాదగిరి ప్రసాద్ మాట్లాడుతూ దళిత బహుజనులందరూ సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలని అందుకు పరస్పరం సహకరించుకోవాలని అన్నారు. ప్రముఖ కవి గాయకుడు లింగాల ఇమాన్యుయల్ ఆలపించిన చైతన్య గీతాలు కదిలించాయి అలరించాయి. ఎమ్మార్పీఎస్ తొలి తరం నాయకులు నవీన్ ల కుమార్ వందన సమర్పణ చేశారు.



## అద్దంకి దయాకర్ సేవలు గుర్తించడం గర్వకారణం

వాయిస్ టుడే తొర్రూరు ఏప్రిల్ 5: అద్దంకి దయాకర్ సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం గర్వకారణం అని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్ పేర్కొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ..... సామాజిక ఉద్యమాల్లో అద్దంకి దయాకర్ చురుగ్గా పాల్గొన్నాడని, దళితుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశాడని తెలిపారు. మాలలు, దళిత వర్గాల అభివృద్ధికి అద్దంకి దయాకర్ పాటుపడ్డాడని తెలిపారు. అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించే విషయ పరిజ్ఞానం, నిబద్ధత కలిగిన దయాకర్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు యనమల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, నాయకులు గారలాజర్, నెల్లికుదురు అధ్యక్షులు కారం ప్రశాంత్, నాయకులు చిట్టి మల్ల కిరణ్ ఎనమాల లక్ష్మి, ప్రసన్న కుమార్, చిట్టి మల్ల గోపి, బన్నీ మనో, శివకుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 5: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేరుగు రమేష్,ఆకోజు అరుణ్ కుమార్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు చెన్నోజు కళ్యాణ్, రంజిత్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో–పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే కావున కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం ఉందని అన్నారు.నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ , ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి ఉత్సవాలు




వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 5 : భారత ఉప ప్రధానిగా పనిచేసే అస్పృశ్యత అంటరానితనం నిర్మూలన ,సామాజిక న్యాయం ధ్యేయంగా పనిచేస్తూ దేశంలో ఉన్న కోట్లాదిమంది దళితులకు అండగా నిలబడ్డ మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రావు వారి ఆశాలని ఆలోచనలని ముందుకు తీసుకుపోవటం భావితరాలకు బాసటగా నిలవడం కోసం నేటి యువతరం ముందుండాలని మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకుడు శ్రీనివాస్ , తోరూర్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసరావు గూగులోత్ శంకర్, పార్టీ నాయకులు రావి శెట్టి ఎంకన్న, ఉపేందర్ , వెలికట్టే గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు బత్తుల యాకయ్య, బందు రవి శంకర్ యాకయ్య రాములు పాల్గొన్నారు.




## హనుమాన్ శోభాయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనండి

### వీ హెచ్ పి మహానగర అధ్యక్షులు జయపాల్ రెడ్డి

వరంగల్ ( వాయిస్ టుడే) మార్చి 05 : హనుమాన్ జయంతి పురస్కరించుకొని వరంగల్ నగరంలో నిర్వహించే వీరహనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని వీహెచ్పి భజరంగ్ దళ్, నాయకులు కోరారు. శనివారం వీరహనుమాన్ విజయయాత్ర, బైక్ ర్యాలీకి సంబందించిన. కరపత్రాలను' హిందూ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. అనంతరం మహానగర అధ్యక్షులు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 12 చైత్రపౌర్ణమి శనివారం హనుమాన్ జన్మదినం సందర్భంగా నగరంలోని రంగశాయిపేట మహంకాళీ మైదానంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. కరీమాబాద్, చౌరస్తా, స్టేషన్ రోడ్, కాశిబుగ్గ, పోచమ్మమైదాన్, ఎంజీయం, ములుగురోడ్, అలంకార్ జంక్షన్, మీదుగా హనుమద్గిరి పద్మాక్షమ్మ దేవాలయం వరకు 10 వేల మందితో శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. ధైర్యం, శక్తి సామర్థ్యాలకు ప్రతీకుడైన హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయటానికి హిందూవులందరూ శోభయాత్ర కు కదిలిరావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగర వీహెచ్ పి కార్యదర్శి వెలగందుల రాజు, వరంగల్ గోరక్ష ప్రముఖ్ సంగునూరి నాగరాజు, మిట్టపల్లి కపిల్ జీ, ఖిలా ప్రబంధ కార్యదర్శి రమేష్ గౌడ్, పెరుమాండ్ల రమేష్, పాకనాటి చక్రపాణి, బక్కి రంజిత్, తాళ్ళపల్లి అర్జున్, గండ నాగరాజు, ఇనుముల సతీష్, రావుల శేఖర్, పెద్దోజు విక్రమ్, దుబ్బాల అశోక్, దూడ పరమేష్, చాపల నాగరాజు, మోహనాచారి. కత్తి ఎల్లగౌడ్, గూడూరు తిరుపతి రెడ్డి, రాజు, మహేష్, రాకేష్, వినయ్. దారబోయిన అనిల్ తదితరుల పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం.. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే


### - ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఈ కార్యక్రమ జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి హాజరయ్యారు. రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి,జగ్జీవన్ రావు,చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అంబెడ్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు.సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేసారు.ఆ తర్వాత మోట కొండూరు మండలంలో నుతనంగా ఎన్నికైన గ్రామశాఖలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ.భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు,ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని,ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగాపండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు.

# ఎంతో విశిష్టత కలిగిన శ్రీ సీతారామ కళ్యాణ ముహూర్తం



ఖమ్మం బ్యూరో. ఏప్రియల్ 5 ( వాయిస్ టుడే ): ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నాడు దేశ వ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవమునకు చెందిన ముహూర్తము ఎంతో విశిష్టత కలిగి వుంది. జగత్ప్రభువైన శ్రీ శ్రీరామచంద్రమూర్తి చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసూ నక్షత నాలుగవ పాదంలో కర్కాటక రాశిలో కర్కాటక లగ్నంలో జన్మించారు. దేవుని కళ్యాణంగానీ, అవతార పురుషుల కళ్యాణంగానీ వారి జన్మదినం నాడే నిర్వహిస్తారు. లోక కళ్యాణం కోసం నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణం జగత్ జగత్కళ్యాణంగా ప్రసిద్ధి చెందింది. చైత్ర మాస శుక్ల పక్షంలో నవమి తిధి నాడు అభిజిల్లగ్నంలో నిర్వహించే శ్రీ స్వామి వారి కళ్యాణ ముహూర్తమునకు ఎంతో ప్రాధాన్యత వుంది. సూర్యుడు ఉదయించుచున్న లగ్నమునకు నాలుగవ లగ్నమును అభిజిల్లగ్నం అంటారు. ఈ అభిజిల్లగ్నం సర్వ దోషములను నశింపజేయును. సర్వ శుభకార్యములకు ప్రశస్తమైనదని, శుభప్రదమైనదని శాస్త్రం చెబుతోంది.

ఈ సంవత్సరంలో ఏప్రిల్ 6 వ తేదీ ఆదివారం నాడు శ్రీ రామనవమి పర్వదినమున మీనం సూర్యోదయ లగ్నం అవడం వలన మీనం నుండి నాలుగవ లగ్నమైన మిధున లగ్నంలో కళ్యాణం నిర్వహిస్తారు. సూర్యోదయ లగ్నం మేషం అయితే కర్కాటక లగ్నం అభిజిత్ లగ్నం అవుతుంది. పండుగల్లో తిధి పేరు ఉండటం వలన తిధికి గల ప్రాధాన్యతను బట్టి ఆ పర్వదినమును ఆ తిథినాడు జరుపుకోవాలని స్పష్టం అవుతుంది. వినాయక చవితి, శ్రీ రామ నవమి, శ్రీ కృష్ణాష్టమి, నాగుల చవితి, నాగ పంచమి, సుబ్రహ్మణ్య షష్ఠి, ముక్కోటి ఏకాదశి పర్వదినముల పేర్లలో తిధి ఉండటం గమనించవలసిన విషయం ఏ రోజైన సూర్యోదయ సమయానికి గల తిథికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. సూర్యోదయ సమయానికి శుభ తిధి ఉంటే దాన్ని అమృతతుల్యంగా భావిస్తారు. సూర్యోదయ సమయానికి అశుభతిధి ఉంటే దోష ప్రదంగా భావిస్తారు.

శ్రీరామ నవమిలో తిధి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. చైత్ర మాసంలో శుక్ల పక్షంలో సూర్యోదయ సమయానికి నవమి ఉంటేనే ఆ రోజు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. సూర్యోదయ సమయానికి అష్టమి ఉండి ఆ తర్వాత నవమి వచ్చినప్పటికీ దానిని దోషప్రదంగా భావించి ఆ రోజు కళ్యాణం నిర్వహించరు. తిథి ద్వయం వలన ఒక వేళ తరువాత రోజు సూర్యోదయానికి నవమి లేక పోయినప్పటికీ దశమి ఉన్నప్పటికీ ఆ రోజును శ్రీరామ నవమి పర్వదినముగా భావించి కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీ స్వామి వారు పునర్వసూ నక్షత్రంలో జన్మించినప్పటికీ ఆ నక్షత్రంలోనే కళ్యాణం జరపడం ఒక్కొక్కసారి సాధ్యం కాదు. ఈ సంవత్సరం ఆదివారం నాడు పునర్వసూ నక్షత్రం ఉదయం గం.ఎ 10ల వరకు వున్నది అందువలన పుష్యమీ నక్షత్రంలో కళ్యాణం జరుగుతుంది. హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీ శ్రీరామ చంద్రమూర్తి జన్మించినప్పుడు ఆయన జాతక చక్రంలో ఐదు గ్రహాలు ఉచ్ఛస్థానంలో ఉన్నాయి. ఎవరి జాతకంలోనైన నవ గ్రహాలలో ఐదు గ్రహములో ఉచ్ఛ స్థానంలో వుంటే అవతారపురుషులుగా, లోకనాయకులుగా రాణిస్తారు.

ముహూర్తము అనగా 48 నిమిషాల కాలం. ఏదైన ఒక శుభకార్యాన్ని శుభ ముహూర్తములో నిర్వహించడం వలన రెండు ప్రయోజనాలు చేకూరతాయి ముహూర్త బలము వలన ఆ శుభకార్యము ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తవుతుంది. ఆ ముహూర్త లగ్నానికి గల గ్రహ గతులను బట్టి తరువాత కాలంలో కూడా శుభ ఫలితములు కలుగుతాయి.

"రామో విగ్రహాన్ ధర్మ:" ధర్మం మూర్తీభవించిన శ్రీ శ్రీరామచంద్ర మూర్తి దివ్యమంగళ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నిశ్చలమైన మనసుతో ప్రార్ధిద్దాం..

**ఎస్. వి. సూర్య నారాయణ**
**- సీనియర్ జర్నలిస్ట్**



## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాల పంపిణీ

### కళ్లద్దాలను పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ డాక్టర్ అదేపు రవీందర్

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 05: వేసవి కాలం మండుటెండల్లో విధులు నిర్వహిస్తున్న నగరం లో ట్రాఫిక్ పోలీసులకు 100 చలువ కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతిరోజు మండుటెండల్లో ప్రాణాలను సైతం పక్కనపెట్టి ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో మండుటెండల్లో రోడ్లపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసు సోదరులకు నా వంతు సహాయంగా శనివారం వరంగల్ మట్టెవాడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బందికీ 100 చలువ కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, ఇలాంటి సహాయ కార్యక్రమలు భవిష్యత్తులో ఎల్లవేళలా తన వంతుగా చేయడం జరుగుతుందని అయన అన్నారు. వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ రవీందర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు మండుటెండల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న డాక్టర్ రవీందర్ దాదాపుగా వందమంది సిబ్బందికి 100 చలువ కళ్లద్దాలను అందజేయడం జరిగిందని, ఈ సందర్భంగా ఆడెపు రవీందర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సిఐ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి

### కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 05: గ్రేటర్ వరంగల్ 43,వ డివిజన్ తిమ్మాపురం లోని రామాలయం ప్రాంగణంలో మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118,వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ లోని బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని బలహీన వర్గాల అభివృద్ధికి సామాజిక అభివృద్ధికి అలాగే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారు.

1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఉద్యమకారులు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జన్మదినాన్ని భారతదేశం అంతటా సమతా దివస్ గా జరుపుకుంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారనీ ఈ సందర్భంగా తెలిపారు. అలాగే దళితులకు ఓటు హక్కు కోసం హమాండ్ కమిషన్ ముందు తన వాదనలు వినిపించి దేశం దృష్టిని అయన ఆకర్షించినారనీ,స్వాతంత్రం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా కమ్యూనికేషన్స్ ,రైల్వే రవాణా, ఆహార ,వ్యవసాయం రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా బాబు జగ్జీవన్ రామ్ నిర్వహించారన్నారు. దేశ అభివృద్ధిలో ఎంతగానో తన ముద్ర వేసిన బాబు జగ్జీవన్ రామ్ తన 78వ ఏట కన్నుమూశారని,ఆయన అనుసరించిన ఆదర్శాలు ఆయన జీవితం ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని 43వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారులు మేకల సూరయ్య ఇల్లందుల రవి గొల్లపెల్లి వీరస్వామీ ఉపాధ్యాయులు తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షులు గోపగాని రవీందర్,ఉపాధ్యాయులు ఇల్లందుల వెంకటస్వామి, గ్రామ పెద్దలు బండి సుధాకర్, ఎలక్ట్రిసిటీ లైన్మెన్ చారి. జి డబ్ల్యూ ఎం సి శానిటేషన్ మహిళా సిబ్బంది అలాగే చిన్నారులు తదితరులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన

ఖమ్మం, ఏప్రియల్ 5 (వాయిస్ టుడే ) కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి చేపట్టిన సన్న బియ్యం పథకానికి పేద ప్రజల నుండి మధ్యతరగతి ప్రజల నుండి అనుహ్య స్పందన లభిస్తుందని ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల సంఘ నాయకులు గోళ్ళ మురళీ కొనియాడారు ఈ నలభై సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వం సాహసం చేయనటువంటి సాహసోపేతమైన అసాధ్యమైన సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి చూపిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి పేద ప్రజల నుండి మరియు రేషన్ డీలర్ల నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పథకంలో రేషన్ డీలర్ల కు పాత్ర ఉండటం పేద ప్రజల కడుపు నింపే పథకంలో రేషన్ డీలర్లు భాగమైనందుకు సంతోషిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పెద్దలు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించడం అనేది అత్యంత ప్రాధాన్యత కూడుకున్న పథకమని కొనియాడారు ఇటువంటి పథకాలను మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని 90 శాతం మంది ప్రజలు మెప్పు పొందే పథకాలను మాత్రమే నిర్వర్తించాలని కోరుకుంటూ ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు గోళ్ళ మురళి తెలిపారు రాష్ట్రంలో 17200 మంది రేషన్ డీలర్లు ఎల్లప్పుడూ ఆయా ప్రభుత్వాలకు అండగా ఉంటూ తాము పస్తులున్న పేదవారికి అన్నం పెట్టాలని ఆలోచన ఉన్న రేషన్ డీలర్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కష్టనష్టాలను కూడా గ్రహించి వారికి తగిన న్యాయం చేస్తూ ఈ పథకాన్ని మరింత పటిష్టం చేయాలని ఈ పథకం ద్వారా ఈ ప్రభుత్వానికి ఎనలేని పేరు ప్రతిష్టలు ఉంటాయని పేర్కొన్నారు కావున భవిష్యత్తులో రేషన్ నేను డీలర్లకు గౌరవేతనం మరియు కమిషన్ పెంపుదల ఇతర సమస్యలపై దృష్టి సారించి ఈ పథకాన్ని మరింత పటిష్టం చేసి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద మైలురాయి అవుతుందని తెలియజేస్తూ మేధావులు సైతం ఈ పథకం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గేమ్ చేంజర్ గా అవుతుందని పేర్కొనడం విశేషమని ,కావున ఈ పథకానికి కారకులైన భాగస్వామ్యులైన రేషన్ డీలర్లను కూడా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన మేనిఫెస్టోని కచ్చితంగా డీలర్లకు మేలు చేసే విధంగా గౌరవేతనం మరియు కమిషన్ పెంపుదల అమలు చేయాలని మరొక్కసారి ఈ పథకాన్ని ప్రారంభించిన ఆలోచన చేసిన ఘనత సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం.

## గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ - తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



ముదిగొండ మండలం ఏప్రిల్ 5: భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ముదిగొండ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ రెవిన్యూ సిబ్బందితో కలిసి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహశీల్దార్ సునీతా మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ నాగ లక్ష్మి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా,రఫీ,అబ్బాస్,రికార్డు అసిస్టెంట్ సత్యానందం, ధరణి ఆపరేటర్ ప్రవీణ్,అటెండర్ నిహారిక తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయ కృషీవలుడు బాబూజీ




ఖమ్మం ఏప్రిల్ 5 వాయిస్ టుడే: పేదల పెన్నిధి, కుల రహిత సమాజం కోసం పాటు పడిన బడుగు బలహీన వర్గాల నేత , దేశ మాజీ ఉప ప్రధాని, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత డా.బాబూజగ్జీవన్ రాం అని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.శనివారంనాడు ఐ.క్యూ.ఏ.సి-ఎన్.ఎస్.ఎస్.విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాబూజీ 117వ జయంతి సమతాదివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వినమ్ర నివాళులు అర్పించారు.ఈసందర్భంగా జగ్జీవన్ రాం సేవలను స్మరించుకున్నారు.ఒకవైపు దేశ స్వాతంత్ర్యం, మరోవైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని సమరం సాగించిన యోధుడిగా అభివర్ణించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాంఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య,డా.సుజిత్ రెడ్డి, అధ్యాపకులు పి.నరసింహారావు, బంగారి,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 05: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మీడియాకి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరపాలని అధికారులను ఆమె అధికారులను ఆదేశించారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందనీ మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ పండుగ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణతో మనలో ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని సురేఖ ఆకాంక్షించారు. గోదావరి నదీ తీరాన సీతాసమేతంగా కొలువై ఉన్న శ్రీరాముని ఆలయం భద్రాచలం, దక్షిణ అయోధ్య'గా పేరుగాంచిందని, అలాంటి మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండటం నిజంగా మన అదృష్టమన్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామనవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూరు, ఏప్రిల్ 5 వాయిస్ టుడే : నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.18,28,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన పడితే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామాలలో సీఎం ఆర్ఎఫ్ సద్వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, కందాడి అచ్చిరెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య,జినుగా సురేందర్ రెడ్డి, తూనం శ్రవణ్ కుమార్, భూసాని రాము, నర్కూటి గజానంద్,జలీల్, నాగిరెడ్డి,చిదిరాల రవి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, తాటికాయల రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 6 ఏప్రిల్ 2025

## దీర్ఘాయుష్మాన్ భవ

(వరల్డ్ హెల్త్ డే ఏప్రిల్ 7 -సందర్భంగా)

డాక్టర్ ఏ. వి. గిరి నరసింహ రావు



ఖమ్మం, ఏప్రియల్ 5, ( వాయిస్ టుడే ) ఆరోగ్యం లెక్కించలేని ఒక గొప్ప సంపద. దాని విలువ ఎప్పుడైతే రోగం బారిన పడతామో అప్పుడు తెలుస్తుంది. ప్రస్తుత కాల మాన పరిస్థితుల్లో మానవ జాతినికబళిస్తున్నవి- అసాంక్రామిక వ్యాధులు-అంటే షుగర్, బిపి, అధిక బరువు, కొలెస్టరాల్, థైరాయిడ్ , గుండెజబ్బులు కాన్సర్ వంటి దీర్ఘకాలిక జబ్బులు. వీటి వలన ఆరోగ్యపరంగా ఆర్థికంగా సగటు కుటుంబం కుదేలయి పోతున్నది. కొంత సానుకూలంశం ఏమిటంటే ఇలాంటి జబ్బులు చాలా వరకు నివారించదగినవి. దీర్ఘాయుష్షుతో ఆరోగ్యకర జీవితం గడపాలంటే...

1. పరిగడుపున షుగర్ వందలోపు ఉండాలి.
2. చెడు కొలెస్ట్రాల్ వందలోపు ఉండాలి.
3. దయస్టాలిక్ చెపి వందలోపు ఉండాలి
4. పొగత్రాగడం,మద్యపానం మానాలి
5. వ్యసనాల నుండి వ్యాపకాల వైపు మళ్ళాలి
6. మితాహారాన్ని తీసుకోవాలి. కొవ్వు పదార్థాలు తగ్గించి ఫైబర్ ఉన్న తాజా పళ్ళు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి
7. వైద్య పరిక్షలు నిర్ణీత సమయంలో చేయించుకోవాలి
8. అవసరమైన మందులు నిర్దేశిత మోతాదులో వైద్యుని సలహా మేరకు వాడాలి
9. వారానికి కనీసం 5 రోజులు రోజుకు 45 నిమిషాలు నడక సాధన చేయాలి
10. ధ్యానం, యోగ, మెడిటేషన్, పుస్తక పఠనం మొదలైన సృజనాత్మకమైన అభ్యసనాల్లోని ఆనందాన్ని ఆస్వాదించాలి.
11. సాటిజీవికి చేతనైన సాయం చేసే సంతృప్తిని అనుభవం చేసుకోవాలి
12. జీవితం పట్ల సమస్యల పట్ల వ్యక్తుల పట్ల పరిస్థితుల పట్ల వ్యాధుల పట్ల సానుకూల (పాజిటివ్) దృక్పథం అలవాటు చేసుకోవాలి



## ఆర్థిక సహాయం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో సురకాని మల్లేశం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు బోయినిపల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు గుంటి తిరుపతి మరియు యువజన సంఘం అధ్యక్షులు గుంటి శేఖర్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలను శనివారం రోజున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల సంఘం మరియు యూత్ సభ్యులందరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, ఏప్రిల్ 5 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ మహేష్ బి గితె, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు, ఆయా శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా పనిచేశారు.బయోగ్రఫీ పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా కరువు కోరల్లో చిక్కిన భారతావని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కయ్యానికి కాలుదువ్విన బ్రిటిష్ శత్రువులను మట్టి కరిపించి భారతదేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ అడ్మిన్ రమేష్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ - బిజెపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం!



ఖమ్మం ఏప్రిల్ 5 వాయిస్ టుడే: ఏప్రిల్ 8వ తేదీన అఖిలభారత నిరసన దినం సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ కొత్త బస్టాండ్ సెంటర్స్ లో కరపత్రం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ మనదేశంలో కార్మిక వర్గం భద్రత కోసం మంచి వేతనం కోసం ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఎద్దుమిస్తుంటే మరొకవైపు రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర చట్టం కోసం చట్టపరమైన హామీలు రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే సమగ్రమైన వ్యవసాయ కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు భూమిలేని పేద రైతులు భూమికోసం ఆదివాసీలు అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జెల్ జంగల్ జమీన్ రక్షణ కోసం పోరాడుతుంటే సామాజిక వివక్షత అణిచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరైన గౌరవప్రదమైన స్థానం విద్యా ఉపాధి సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తుంటే యువత సురక్షితమైన ఉపాధి కోసం విద్యార్థులు సార్వత్రిక ఉచిత లౌకిక శాస్త్రీయ విద్య కోసం మహిళలు భద్రత సమానత్వం సరైన ప్రతిష్ట కోసం ఆందోళన నిర్వహిస్తుంటే మైనార్టీలో ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత జీవనోపాధి కోసం రాష్ట్రాల సమైక్యవాదం కోసం చిన్న మధ్య తరహా వ్యాపారులు వారి అభివృద్ధి కోసం పోరాడుతున్నారు . ఈ పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ బిజెపి విహెచ్పి బజరంగ్దళ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1973లో చనిపోయిన ఔరంగజేబు సమాధి గొడవలు రేకెత్తించి అమాయకపు హిందూ ప్రజలను రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నారు ఆర్ఎస్ఎస్ బిజెపి వారి గురూజీ ఎంఎస్ గోల్వాల్కర్ బోధనలు అమలు చేయడానికి సన్నాహాలు వేగవంతంగా సాగిస్తున్నారు గోల్వాల్కర్ ఏమి రాశాడు ఒకే దేశం ఒకే రాష్ట్రం ఒకే శాసనసభ ఒకే కార్యనిర్వాహక సంస్థ అని ప్రకటించాలని ప్రాంతీయ మత భాషా పరమైన లేదా ఇతర అస్తిత్వాలు మన సమగ్ర సామరస్యాన్ని దెబ్బతీస్తాయి కనుక వాటికి అవకాశం ఇవ్వకుండా ఏకీకృత ప్రభుత్వ విధానాన్ని స్థాపించడానికి రాజ్యాంగాన్ని పునర్ పరిశీలన చేసి తిరిగి రూపొందించాలని కాబట్టి ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ బిజెపి సమైక్యవాదం పై ప్రభుత్వం చేస్తున్న దాడి అనేది వేకికృతం కనుక నాలుగు కార్మిక కోడులు కొత్త వ్యవసాయం మార్కెటింగ్ బిల్లు కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా భౌలత్వ సామ్యవాదం లౌకికవాదం ప్రజాస్వామిక రక్షణ కోసం మన పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మర్ఫ్ మాస్ లైన్ ఏప్రిల్ 8వ తేదీన అఖిల భారత నిరసనదినంగా పాటించాలని పిలుపునిచ్చింది ఈ పోరాటం నవ్య ఉదారవాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు ఎన్ ఆజాద్. యశ్వంత్. ప్రసాద్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పురాతన రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో పురాతన రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్దే లక్ష్యంగా పురాతన దేవాలయానికి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శనివారం రోజున అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల కొమురయ్య, ఏనుగుల ప్రశాంత్ కుమార్, సుంకపాక చక్రవర్తి, బోడ్ల మురళీ, గొట్ల భూమయ్య, బొప్పెన శ్రీనివాస్, తమ్మడి నవీన్, చరబండ ఎల్లయ్య, ద్యావనపల్లి వెంకట నర్సింగ రావ్, సాగరం కనకయ్య, పొన్నం శ్రీనివాస్, దమ్మ వెంకట రమణ, ఎండీ రహీమ్, పందుగ తిరుపతి, బుర్ర జగన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రెడ్డి సంక్షేమ భవన మిగులు పనుల గురించి వినతి పత్రం

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ : తడగొండ రెడ్డి సంక్షేమ సంఘం భవన మిగులు పనుల నిధుల గురించి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ని కరీంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. శాసన సభ్యులు మేడిపెల్లి సత్యం స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు రెడ్డి సంఘం కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘము అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, రెడ్డి సంఘం క్యాషియర్ గోదల మనోహర్ రెడ్డి, ఆముదల లక్ష్మా రెడ్డి, వంచ కనుకరెడ్డి, వంచ వీరారెడ్డి, గుడి మల్లా రెడ్డి,గోగురి మహిపాల్ రెడ్డి సారాబుడ్ల కిషన్ రెడ్డి, గోదాల రవీందర్ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**బి ఆర్ ఎఫ్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 5: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా పనిచేశారు.బయోగ్రఫీ పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా కరువు కోరల్లో చిక్కిన భారతావని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కయ్యానికి కాలుదువ్విన బ్రిటిష్ శత్రువులను మట్టి కరిపించి భారతదేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ చిందం రమేష్, ఆరెపల్లి రాజు, ముద్దం రవి, భీమనాథుని రమేష్ ,నల్లగొండ అనిల్ కుమార్, బోయిని రాజు, పెగ్గర్ల శేఖర్, దూస మధు, జేరిపోతుల నాగరాజు, కత్తెరపాక రవీందర్, తదితరులు ఉన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 5: బోయిన్పల్లి మండల కేంద్రంలో నీ మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం గుండన్నపల్లి తడగొండ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ గుండన్నపల్లె గ్రామానికి చెందిన కొప్పుల నరసయ్య గారికి ముఖ్యమంత్రి సహా నిధి 60 వేల రూపాయల.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ఏనుగుల కనకయ్య, సంభ లక్ష్మీరాజం, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రాజమల్లు తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదంపై బిజెపి మైనార్టీ మోర్చా సంబరాలు

**ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం.**

**ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచించని ఓవైసీ బ్రదర్స్.**

**బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్.**



కరీంనగర్, ఏప్రిల్ 05(వాయిస్ టుడే): వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యసభ, లోక్ సభ లో ఆమోదం పొంది బిల్ పాస్ కావడంతో బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో టపాసులు పేల్చి సంబరాలు చేపట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,కేంద్ర మంత్రులు కిరణ్ రీజీజు, బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు లోక్ సభ, రాజ్యసభలో ఆమోదం పొందడం శుభపరిణామన్నారు. ముఖ్యంగా సవరణ బిల్లుతో పేద , మధ్యతరగతి ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. ప్రధానంగా దేశంలో కోట్లాదిమంది ముస్లింల ప్రయోజనాల, అభివృద్ధి కోసం ఉపయోగపడాల్సిన వక్ఫ్ ఇన్నేళ్లుగా కొందరి ప్రయోజనాల కోసమే పనిచేసినట్లు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రధానంగా దేశంలో వక్ఫ్ ఆస్తులను 25 నుండి 30 వేల కుటుంబాల ముస్లింలు మాత్రమే అనుభవిస్తు, గొప్పగా ఎదిగారన్నారు. మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తూ, ముస్లింల ఓట్లతో రాజకీయం చేసేవారి కనుసనల్లోనే నేటి వరకు వక్ఫ్ బోర్డ్ భూములు ఉన్నాయనీ తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రతి ఏరియాలోను విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఏర్పాటు చేయగలిగేంత ఆస్తులు వర్ఫ్ బోర్డ్ పరిధిలో ఉన్నా కూడా అలాంటి ఏ ఒక్క పని కూడా నేటి వరకు ఎందుకు చేయలేకపోయిందో ముస్లిం సమాజంగ్రహించాలన్నారు. వక్ఫ్ బోర్డు తన ఆదాయ వనరులను ఏనాడూ పేద ముస్లింల కోసం ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు.వక్ఫ్ బోర్డ్ భూముల పేరిట కొంతమంది రాజకీయం చేసి లబ్ది పొంది భూములను దోచుకున్నారు తప్ప ముస్లిం ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచన చేసింది లేదన్నారు.ఈ సవరణ బిల్లు విషయంలో అడ్డగోలుగా మాట్లాడే ఓవైసీ లాంటి వాళ్లు మెడికల్ కళాశాలలు,ఇతర వ్యాపారాలు చేసుకొని అపర కుబేరులుఅయ్యారని, ఓవైసీలు ఏనాడైనా పేద ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేశారా? వాళ్ల సమస్యల కోసం మాట్లాడారా? రోడ్డున పడితే అక్కున చేర్చుకున్నారా? ఓవైసీ బ్రదర్స్ ఎప్పుడు తమ స్వార్థ రాజకీయాల కోసమే పనిచేశారని ఘాటుగా విమర్శించారు.పేద, మధ్యతరగతి ముస్లింల బతుకులకు ఈ సవరణ బిల్లు వల్ల ఏలాంటి నష్టం లేదన్నారు .దేశవ్యాప్తంగా ఉన్న సాధారణ ముస్లింలు ఈ సవరణ బిల్లుకు మద్దతుగానే ఉన్నారనీ తెలిపారు.వక్ఫ్ బోర్డు బిల్లులో సవరణలు చేసి పేద మధ్యతరగతి ముస్లింల జీవితాల్లో వెలుగులు తీసుకురావడానికి, ముస్లిం ప్రజల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచన చేసిన ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షాకి బిజెపి మైనార్టీ మోర్చా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి. సమీ పర్వేజ్, రాష్ట్ర కార్యదర్శి బల్ బీర్ సింగ్, మైనార్టీ మోర్చా పార్లమెంటు ఇంచార్జ్ ఎండి బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి సమ్యుల్లా అహ్మద్, షహజాద్, ఉపాధ్యక్షుడు సైద్, జిల్లా కార్యదర్శి మహమ్మద్ సాబీర్, ఫయాజ్ చిస్తి, అల్తాఫ్ ఖాన్ పాల్గొన్నారు.

# అజాత శత్రువుగా రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



తిమ్మాపూర్,ఏప్రిల్ 05(వాయిస్ టుడే): అణగారిన ప్రజల శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసి,అజాత శత్రువుగా రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక న్యాయ పోరాట యోధుడు,అణగారిన వర్గాల ఆశాదీపం,,విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి,సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడు బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మొగిలిపాలెంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయులన్నారు.దళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత అని తెలిపారు.దళిత హక్కుల కోసమే కాకుండా మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారనీ,తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారనీ, అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారనీ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంల, సత్యాగ్రహం,శాసనోల్లంఘన ఉద్యమం,క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు.బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.అనుసరించిన ఆదర్శాలు. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చ కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి రెడ్డి , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డ అరుణ్ ,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, బూత్ అధ్యక్షులు అరవింద్, సంపత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

కరీంనగర్, ఏప్రిల్ 05( వాయిస్ టుడే): భారత మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు,డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతోత్సవ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో మానకొండూర్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎంఎల్ఏ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ గౌస్ అలామ్, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,జాయింట్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ భాజపాయి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లయ్య పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన నేత జగ్జీవన్ రామ్

### ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

కరీంనగర్,ఏప్రిల్ 05 (వాయిస్ టుడే): మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర కార్మిక వ్యవసాయ రక్షణ శాఖ మంత్రి పదవులు చేపట్టడంతో పాటు ఉప ప్రధానిగా సేవలు అందించిన జగ్జీవన్ రామ్అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకులు,వారు స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఈ దేశంలో జీవిస్తున్న ప్రజలందరూ సమాన హక్కులు అనుభవించడానికి దోహదపడిన వ్యక్తి, ఆ మహానేతను స్మరించుకుంటూ వారి ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులమైన మేమంతా నిరంతరం కృషి చేస్తామని, వారి ఆశయాలను అందిపుచ్చుకున్న వారి కుమార్తె మీరా కుమారి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కర్రసత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్,బొబ్బిలి విక్టర్, పంజాల స్వామి గౌడ్,నిహాల్, లాయక్, కర్రరాజశేఖర్, వంగల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్, వెన్నం రజిత రెడ్డి,హస్తపురం తిరుమల, శ్రీరాముల రమేష్ శ్రీనివాస్, హసీనా, కవిత,జ్యోతి రెడ్డి,శిల్ప, పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం సన్న బియ్యం పతకం

### మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 5 : సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శమని మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రేషన్ లబ్ధిదారులు టిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన దొడ్డు బియ్యాన్ని తినలేక అమ్ముకున్నారని అన్నారు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ, ఉచిత కరెంటు తదితల పథకాలు ఇస్తుందని గత పదేళ్ల ప్రభుత్వంలో దొడ్డు బియ్యాన్ని ఎవరు తినలేక అమ్ముకున్నారని అన్నారు. సన్న బియ్యం ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గతంలో సీఎం కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని ఇది బి ఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## సేవాభావంతో వైద్య సేవలు అందించాలి

### రోహిణి నర్సింగ్ కాలేజీ 11 వ గ్రాడ్యుయేషన డే వేడుకల్లో ఎంపీ కావ్య

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ఘనస్వాగతం పలికిన విద్యార్థులు



హనుమకొండ, వాయిస్ టుడే: వైద్య వృత్తి మాధవసేవలాంటిదని.. సహనం, సేవాభావంతో రోగులకు వైద్య సేవలు అందించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హంటర్ రోడ్ లోని రోహిణి ఎడ్యుకేషన్ సొసైటీ నర్సింగ్ కాలేజ్ 11వ గ్రాడ్యుయేషన డే కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.. ప్రపంచంలోనే డాక్టర్ వృత్తికి ప్రత్యేక గౌరవం ఉందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి ఆయుష్షు పెంచే శక్తి ఒక్క వైద్యులకు మాత్రమే ఉందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు తమ వృత్తిలో ఎలా రాణించాలో ఎంపీ కావ్య వివరించారు. నర్సింగ్ వృత్తిలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపీ సూచించారు. అనంతరం నర్సింగ్ పూర్తిచేసిన 46 మంది విద్యార్థులకు ఎంపీ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోహిణి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ చైతన్య ప్రశాంత్, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ క్రాంతి రావు, హాస్పిటల్ చైర్మన్ బుచ్చిరెడ్డి, సూపరిండెంట్ సుధాకర్ రెడ్డి, కాలేజీ డైరెక్టర్ రామ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కే.ఎస్ బోస్, మరియు మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి బాబు జగజ్జీవన్ రావు

### బీసీ సంఘం ఆధ్వర్యంలో జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు

**ఫోటో రైట్ అప్‌బీ జగ్జీవన్ రావుకు నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు (01)**

హుజూర్ నగర్ ఏప్రిల్ 5 (వాయిస్ టుడే) : సువిశాల భారతదేశంలో నిరుపేదల పాలిట పెన్నిధి బాబు జగజ్జీవన్ రావ్ అని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సంఘం ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, కొట్టు శేఖర్, గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, తిరుమలశెట్టి మోహన్ రావు, కర్నె కృష్ణ, ఎస్ కే సైదులు, జక్కుల వెంకటేశ్వర్లు, కొణతం సుధాకర్ రెడ్డి, బైరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతి నగర్ హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు

కరీంనగర్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని జ్యోతి నగర్ లో గల శ్రీ సంతోషి మాత పంచముఖ వినాయక శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు పులిహోర ప్రసాద వితరణ పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు చవిటి రామశర్మ,అర్చకులు రాంపల్లి రాజేశ్వర శర్మ, కార్తీక్ శర్మ, హనుమాన్ భక్తులు కోడిపల్లి కృష్ణ కృష్ణ స్వామి (కిట్టు) బూర్ల శ్రీనివాస్, అంబులెన్స్ శేఖర్, మంద పవన్ కుమార్, సింగరి రాజేందర్, నీల నాగరాజు, లక్ష్మణ్, రామ్, లక్కీ పాల్గొన్నారు.



## బారాసా ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కు నివాళి

కరీంనగర్, ఏప్రిల్ 05 (వాయిస్ టుడే): సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని సమతా వాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా లోని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులఆర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్ర సూర్య శేఖర్ బొగ్గుల మల్లేశం గంటల రేణుక నాగుల కిరణ్ కుమార్ గౌడ్, పబ్బతి శ్రీనివాస రెడ్డి నయీమ్ నిజాం నదీమ్ సుధీర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులను హరిస్తున్న భాజపాకు చరమగీతం పాడాలి

### భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### 3 గ్రామాల్లో జైబాపు, జైభీం, జైసంవిధాన్ పాదయాత్ర




చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రజల హక్కులను హరిస్తున్న భాజాపాకు ప్రజలు చరమగీతం పాడాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లె, ఇందుర్తి, ఓగులాపూర్ గ్రామాల్లో శనివారం జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని పాదయాత్రతో పెద్ద ఎత్తున నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ల పిలుపు మేరకు జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు చెప్పారు. దేశం విపత్కర పరిస్థితులకు కేంద్ర భాజపా ప్రభుత్వం ప్రధానంగా మారిందని ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల హక్కులను కాలరాస్తూ దేశ ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లేలా వ్యవహరిస్తున్న భాజపా పార్టీని దేశం నుండి తరికొట్టాలని వ్యాఖ్యానించారు. మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తూ మత రాజకీయాలు చేసే భాజపాకు ప్రజలు చరమగీతం పాడాలని మన దేశాన్ని మనమందరం ఒకే తాటిపై నడిచి కాపాడుకుందామని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, వంగర మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య, చింతపూల నరేందర్ పటేల్, ఏంద్రా అనిల్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నరాల రాజయ్య, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ముక్క భాస్కర్, నాగుల సతీష్, మార్క రాజు, నాయకులు బద్దం నరసింహారెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, బోయిని వేణు, అందేమేకల పరుశరాములు, మహమ్మద్ షాబుద్దీన్, అందే సురేష్, బోయిని వంశీకృష్ణ, మహమ్మద్ బాబు మియా, అందే సదానందం, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, అందే బాబు, బాల్ రెడ్డి, విశ్వపతి లింగమూర్తి, కాంతాల రాంరెడ్డి, ఎన్నం రాజిరెడ్డి, గునుకుల కమలాకర్ రెడ్డి, గునుకుల జగ్గారెడ్డి, గునుకుల సావిత్రి, కూన రామస్వామి, కలవల రాజేశ్వర్ రెడ్డి, గట్టు ప్రశాంత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే నాయిని**

**మహనీయులు కృషి వల్లే ఐపీఎస్, ఎమ్మెల్యే అయ్యాను: ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



హనుమకొండ, వాయిస్ టుడే: మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందద్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. మహనీయుల త్యాగాలు, వారు అందించిన స్ఫూర్తి గురించి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ తాను జీవించినంత కాలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ఎవరికీ కూడా తలొగ్గి పనిచేయని గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. తాను ఐపీఎస్ స్థాయికి ఎదగడానికి మహనీయులు కృషి వల్లనేనని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు, యువత మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బొట్ల బిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్ పాల్గొన్నారు.



## 18 వార్డులో బోరుబావిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చండి

**టి పి సి సి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ**

హుజూర్నగర్ బీ ఏప్రిల్ 05 (వాయిస్ టుడే ) హుజూర్నగర్ పట్టణంలోని 18 వార్డులో కట్టెలర్తి మస్తాన్ ఇంటి పై బజార్ లో గత కొన్ని సంవత్సరాల క్రితం బోరు వేయడం జరిగింది .కొద్దిరోజుల తర్వాత ఉపయోగము లేకపోవడంతో వాటి కి వేసిన సుమారు 50 అడుగుల కే సింగును తీసేసినారు. అప్పటినుంచి ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఆ బోరుబావిని పూడ్చలేదు.

దీనితో ఆ కాలనీవాసుల చిన్న పిల్లలు చాలామంది ఆడుకుంటూ బోరి బావిలో పడితే ప్రమాదాలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇది గమనించిన వార్డు ప్రజలు సమస్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ పాష, జక్కుల మల్లయ్య దృష్టికి తీసుకురాగా వారు తమ తోటి కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు తో కలిసి ఆ బోరుబావిని ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన బోరుబావిని వెంటనే పూడ్చాలని సంబంధిత శాఖ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది .వెంటనే అందుబాటులోకి వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ కు ఆ బోరు బావి ప్రదేశాన్ని చూపించడం జరిగింది. ప్రమాదాలు జరగకముంది మరమ్మత్తులు చేసి ఆ బోరుబావిని పూడ్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, కోలమట్టయ్య, జింజీరాల సైదులు,జక్కుల నవీన్,మహిళలు సరస్వతి, భవాని, లక్ష్మి, జ్యోతి, గోపినవీన్, కనకారావు,శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## దళితులతో కలిసి సహా పంతి భోజనం చేయడం నా అదృష్టం

**కోతి సంపత్ రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్**

హుజూర్నగర్ ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): హుజూర్ నగర్ పట్టణం లో సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల అనుసారం స్థానిక దళితవాడ తిలక్ నగర్ లో దళితులతో కలిసి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ భాగంగా రేషన్ కార్డు ద్వారా తీసుకున్న సన్నబియ్యంతో సహపంతి భోజనముకు జడ సుధాకర్ సుజాత ఇంట్లో, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దగ్గుపాటి కవిత బాబురావు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి భోజనం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఉత్తంకుమార్ రెడ్డి ప్రతిష్టాత్మక తీసుకొని పథకం ప్రారంభించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు ద్వారా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇస్తుంటే తట్టుకోలేక ప్రతిపక్షాలు లేనిపోని అబండాలు వేస్తుందని, పేద ప్రజలు సన్న బియ్యం తింటే ఓర్వలేక ఇటువంటి నీచ సంస్కృతి మాటలు మాట్లాడుతున్నారని, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రామారావు రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చినప్పుడు దేశవ్యాప్తంగా ఏ విధంగా అయితే చరిత్రలో నిలిచిపోయిందో, అదేవిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కూడా చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోనున్నదని, రాబోయే రోజులు రేషన్ ద్వారా ఇందిరమ్మ అభయహస్తం పేరు మీద 9 రకాల సరుకులు ఇవ్వనున్నారని సన్న బియ్యం పంపిణీకి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దగ్గుపాటి బాబురావు కవితా దంపతులను మరియు ఆహ్వానించిన జడ సుధాకర్ కుటుంబాలను శాలువాతో సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి కవిత బాబు రావు,సులువ చంద్రశేఖర్, వల్లపుదాస్ కృష్ణ, సైదా మేస్త్రి, కోడిమెల లక్ష్మణ్, దగ్గుపాటి రమేష్,పిల్లి శివ, గొట్టిముక్కుల రాములు,బొల్లెద్దు అరుణ్ ,కొలపూడి కళ్యాణ్,జడ సుధాకర్,జడ సుజాత,దగ్గుపాటి సుశీల, దగ్గుపాటి అపరంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సిర్పూర్ తాలూకా మొత్తంలో మృత మున్నూరు కాపులకు 25 కిలోల బియ్యం సహాయం

ఆసిఫాబాద్ జిల్లా, కాగజనగర్, వాయిస్ టుడే : కాగజ్ నగర్ పట్టణానికి చెందిన మున్నూరు కాపు సోదరుడు ఉప్పరి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్నూరు కాపు సంఘం నాయకులు సుంకరి తిరుపతి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం కట్టను అందజేశారు అంతేకాకుండా ఇకముందు సిర్పూర్ తాలూకా లో మున్నూరు కాపు వర్గానికి చెందిన ఎవరైనా మృతిచెందినప్పుడు వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేస్తామని సుంకరి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌరవ అధ్యక్షులు గజ్జి రామయ్య గారు, తాటి రామచందర్ గారు, అధ్యక్షులు కలికోట రమణయ్య గారు, ఆఫీస్ సెక్రటరీ ఏస సత్యనారాయణ



## రేపు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరించాలి

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పోటీ చేయాలి**

**ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలి**

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారు**

**స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుంది**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 5: కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణంలోని రాజారెడ్డి గార్డెన్స్ లో అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రేపు ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో పార్టీ జండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. అంతే కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పక పోటీ చేయాలనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలనీ సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారనీ, స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుందనీ అందుకే ప్రతి ఒక్కరూ పోటీ చేసి గెలిచి ప్రజలకు మరింత పారదర్శకమైన పాలన అందించాలని అన్నారు.



## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీజ్యోతి బీమ్ భరత్

చేవెళ్ల.. ఏప్రిల్ 5(వాయిస్ టుడే)కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శనివారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ జ్యోతిభీమ్ భరత్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ జిల్లా పరిధిలో కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించినట్టు పేర్కొన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన జ్యోతి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహిళా ప్రెసిడెంట్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కి కళ్యాణ శోభ !

**నేడు సీతారాముల కల్యాణం... సిఎం రేవంత్ రెడ్డి రాక**

భద్రాచలం, ఎప్రిల్ 05 ( వాయిస్ టుడే) శ్రీ రామనవమి వేడుకలకు భద్రాచలం సర్వం సిద్ధమైనంది. ఆదివారం అత్యంత వైభవం గా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలకు అన్నీ ఏర్పాట్లు చేశారు. భద్రాద్రి కి సీతారాముల కళ్యాణ శోభ సంతరించుకున్నది. శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నది. స్వామి వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు భద్రాచలం రానున్నారు. ఈ దృష్ట్యా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. శ్రీ సీతారామ చంద్రస్వామి వారి వేడుకలు భక్తులు ప్రశాంతంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

శనివారం మిథిలా స్టేడియంలో సెక్టార్ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి సెక్టార్ అధికారులు విధులు అత్యంత కీలకమని తెలిపారు. 6వ తేదీ ఆదివారం ఉదయం ఉదయం 5.30 గంటలకు సెక్టార్ అధికారులు, సిబ్బంది కేటాయించిన సెక్టార్ విధులకు హాజరు కావాలని సూచించారు. సెక్టార్ అధికారులు నిర్వహించే విధులపై క్లారిటీ ఉండాలని స్పష్టం చేశారు. భక్తులు ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి భక్తులు రావడం వల్ల రద్దీ పెరుగుతుందని భక్తులు ఇబ్బందులు పడతారని అన్నారు. తలంబ్రాలు మిథిలా స్టేడియంలో తలంబ్రాలు ఇవ్వబడవని, తలంబ్రాలు కొరకు పట్టణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ద్వారా ఉచిత పంపిణీకి ఏర్పాట్లు చేశామని భక్తులు గమనించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ప్రతి సెక్టార్ లో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. టికెట్ ఉన్న భక్తులను మాత్రమే కళ్యాణ మండపంలోకి అనుమతించాలని, టికెట్ లేకుండా రానిస్తే సెక్టార్ అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులకు ఉపశమనం కలగడానికి ప్రత్యేకంగా మిస్ట్ ఫాగర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడీపీ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ దామోదర్ పాల్గొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పోశం నాగార్జున ఘన నివాళి



పాలేరు, ఏప్రిల్ 5 (వాయిస్ టుడే )............పాలేరు నియోజకవర్గంలో రాజేశ్వరపురం గ్రామంలో శనివారం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంఘం నియోజకవర్గం ఇంచార్జీ పోశం నాగార్జున ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం పోశం మాట్లాడుతూ...బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు. భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేతన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు..



## జీళ్ళచెరువు అభివృద్ధికి పాటుపడుతాం

**పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాసరావు ......**

పాలేరు ఏప్రిల్ 5 (వాయిస్ టుడే ) రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధికి పాటుపడతామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. గ్రామంలోని శివాలయం బజార్ లో ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన రూ. 5లక్షలతో నూతన సీసీ రోడ్డుకు శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ వచ్చిన ఏడాదిలోనే మంత్రి పొంగులేటి రూ. 1కోటి వ్యయంతో సీసీ రోడ్లు, రూ. 5.36కోట్లతో బీటీ రోడ్లు ఈ గ్రామానికి మంజూరు చేశారాని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. మా గ్రామానికి ఇంత అద్భుతంగా నిధులు మంజూరు చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తామని, పదవుల కోసం కాకుండా కేవలం గ్రామం కోసం, గ్రామస్తుల కోసం పని చేస్తామని